## ఆరోగ్యం పట్ల ప్రతీ ఒక్కరు శ్రద్ధ వహించాలి

### -విశాఖ వైకాపా లోక్‌సభ ఎంపి అభ్యర్థిని బొత్స ఝాన్సీ



గాజువాక ఫిబ్రవరి 4,ప్రభాతవార్త

ఒత్తిడికిలోను కాకుండా ప్రశాంతంగా జీవించేందుకు ఆరోగ్యం పట్ల ప్రతీ ఒక్కరు శ్రద్ధ వహించాలని విశాఖ వైకాపా లోక్ సభ ఎంపి అభ్యర్థిని బొత్స ఝాన్సీ అన్నారు. ఆదివారం గాజువాక నియోజకవర్గం 73వ వార్డ్ ఉడా కాలనీలో మోడరన్ హెల్త్ కేర్ హాస్పిటల్‌ను విశాఖపట్నం వైఎస్ ఆర్ సీపీ పార్టీ లోక్ సభ ఎంపీ అభ్యర్థిని బొత్స ఝాన్సీ, గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఝాన్సీ మాట్లాడుతూ సేవా గుణంతో వైద్య సేవలు అందించాలని, ధనాపేక్షకు ప్రాధాన్యత నివ్వవద్దని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చింతలపూడి వెంకట రామయ్య, విశాఖ జిల్లా ప్రధాన నాయకులు తిప్పల దేవన్ రెడ్డి, డిసిఎంఎస్ మాజీ చైర్మన్ పల్లా చిన్న తల్లి, కార్పొరేటర్లు, వార్డు ఇంఛార్జిలు, గాజువాక ప్రముఖ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చంద్రబాబును ముఖ్యమంత్రిగా....పల్లాను మంత్రిగా చూడాలని ఉంది : బలివాడ సత్యారావు

గాజువాక, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త



రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఏపీ ముఖ్యమంత్రిగా తెదేపా జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబును ముఖ్యమంత్రిగా, మాజీ ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావును రాష్ట్ర మంత్రిగా చూడాలని గాజువాక ప్రజలతో పాటు శిష్టకరణ సామజికవర్గం ఆకాంక్షిస్తుందని టీడీపీ విశాఖపట్నం జిల్లా శిష్టకరణ సాధికార కమిటీ కన్వీనర్ బలివాడ సత్యారావు తెలిపారు. గాజువాక టీడీపీ ప్రధాన కార్యాలయంలో విశాఖపట్నం టీడీపీ పార్లమెంట్ బీసీ అధ్యక్షులు టి.విజయకుమార్ అధ్యక్షతన విశాఖపట్నం టీడీపీ పార్లమెంట్ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన జయహో బీసీ కార్యక్రమంలో టీడీపీ విశాఖపట్నం జిల్లా శిష్టకరణ సాధికార కమిటీ కన్వీనర్ బలివాడ సత్యారావు పాల్గొని మాట్లాడుతూ రాబోయే శాసనసభ ఎన్నికల్లో తమ శిష్టకరణ కులం విశేషంగా కృషి చేసి టీడీపీ అధికారం లోకి రావటానికి సహాయ సహకారాలు అందించి చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిగా, పల్లా శ్రీనివాస్‌రావుని మంత్రిగా చేస్తామని అన్నారు. ఈ సందర్భంగా పల్లా శ్రీనివాసరావును దుశ్శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో గాజువాక టీడీపీ శిష్టకరణ సాధికారిక కమిటీ నియోజకవర్గం కన్వీనర్ ప్రతాపరావు శ్రీనివాస్, గోపాలపట్నం కన్వీనర్ సిహెచ్ కవిత, స్టేట్ టీడీపీ శిష్టకరణ సాధికారిక కమిటీ మెంబెర్ బాసంగి తిరుపతిరావు, నాగుమంత్రి వెంకటేశ్వరరావు పట్నాయక్, పొట్నూరు ఫణీంద్ర, డబ్బీరు శ్రీకాంత్, మణిపాత్రుని సత్యనారాయణ, ముంగండ సుబ్రహ్మణ్య ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## న్యూ నవ్యాంధ్ర రాష్ట్ర టైలర్స్ అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా వి.సత్యనారాయణ



యలమంచిలి, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త

న్యూ నవ్యాంధ్ర రాష్ట్ర టైలర్స్ అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా వి.సత్యనారాయణను నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షులు వి.వెంకటేశ్వరరెడ్డి తెలిపారు. న్యూ నవ్యాంధ్ర రాష్ట్ర టైలర్స్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన కమిటీ సమావేశంలో రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా యలమంచిలికి చెందిన వి.సత్యనారాయణను నియమించారు. జిల్లాలో టైలర్స్ అసోసియేషన్ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తూ టైలర్స్‌కు వారి కుటుంబాలకు ఎటువంటి అవసరమో సమస్య వచ్చిన వారి కుటుంబాలకు అందుబాటులో ఉంటూ వారికి తగిన సహాయ సహకారాలు అందిస్తూ ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు టైలర్స్ సోదరీమణులకు అందే విధంగా కృషి చేస్తానని సత్యనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా టైలర్స్ అసోసియేషన్ సత్యనారాయణకు అభినందనలు తెలిపారు.

## ఘనంగా దుర్గమ్మ పందిరి రాట

నక్కపల్లి, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త



మండలంలోని ఉపమాక దుర్గాదేవి ఆలయం వద్ద ఆదివారం ఉదయం ఆలయ పందిరి రాటోత్సవాన్నిహో ఘనంగా నిర్వహించారు. ఈనెల 11న దుర్గాదేవి ఆలయ వార్షికోత్సవం జరగనున్నది. ఈ కార్యక్రమంలో భాగంగా ఈరోజు పందిరి రాట వేశారు. ఆలయ ధర్మకర్త కొప్పిశెట్టి వెంకటరమణ ఆధ్వర్యంలోహౌఅర్చకులు మహేష్, జిల్లా పరిషత్ కో-ఆప్షన్ మాజీ సభ్యులు కొప్పిశెట్టి కొండబాబు, శివాలయం చైర్మన్ చెరుకూరి వెంకటేశ్వరరావు, సర్పంచ్ ప్రగడ వీరబాబు, గ్రామస్తులు సిద్దాబత్తుల కృష్ణ, దవరసింగి రాంబాబు, కొప్పిశెట్టి లచ్చబాబు, కొప్పిశెట్టి జగదీశ్వరరావు,హౌకొంకిపూడి దొరబాబు, వరహాలరావు పాల్గొన్నారు.



## న్యాయం పూడిలో చోరీ...

నక్కపల్లి, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త

మండలంలోని న్యాయం పూడి గ్రామంలోని ఒక ఇంటిలో శనివారం సాయంత్రం చోరీ జరిగింది. బాధితులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన సీఐ అంబటి విజయకుమార్ సంఘటన స్థలాన్ని పరిశీలించారు. ఈ మేరకు ఆయన స్థానిక విలేకరులకు చోరీ సంఘటన వివరాలను తెలియజేశారు. గ్రామానికి చెందిన గోరంట వరలక్ష్మి శనివారం ఇంటి నుంచి బయటకు వెళ్లి సాయంత్రం వచ్చింది. ఇంట్లోకి వెళ్లి చూడగా బీరువాలో అరతులం బంగారు చైను రూ.40 వేల క్యాష్ 20 తులాల వెండి చోరీ గురైందని ఇచ్చిన ఫిర్యాదుల పేర్కొన్నట్లు తెలిపారు. సంఘటనా స్థలానికి వెళ్ళిన ఆయన కిటికీలోంచి లోపలికి వచ్చినట్లు గుర్తించారు. సంఘటనా స్థలంలో క్లూస్ టీం వచ్చి పరిశీలన చేసింది.

## అంగన్వాడీల సమరశీల పోరాటం అందరికి ఆదర్శం

### - గిరిజన సంఘం రాష్ట్ర నేత లోతా రామారావు

వి.ఆర్.పురం, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త



తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం అంగన్వాడీలు సిఐటియు ఆధ్వర్యంలో ఇటీవల ప్రభుత్వంపై చేసిన సమరశీల పోరాటం అందరికి ఆదర్శదాయకమని, గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోతా రామారావు స్పష్టం చేశారు. ఆదివారం మండల కేంద్రం రేఖపల్లిలోని ఎ.ఎస్.డి.ఎస్ కార్యాలయంలో, అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ మండల అధ్యక్షులు టి నాగమణి అధ్యక్షతన జరిగిన, అంగన్వాడీల విజయోత్సవ మహాసభలో లోతా రామారావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పోరాడందే సమస్యలు పరిష్కారం కావని, పోరాటాల ద్వారా ఎంతటి సమస్యలనైనా పరిష్కరించుకోవచ్చని అంగన్వాడీలు చాటి చెప్పారని రామారావు అన్నారు. ఇదే పట్టుదల, ఇదే దృఢ సంకల్పంతో మున్ముందు పోరాటాలు సాగించాలని ఆయన అంగన్వాడీలకు సూచించారు. ఆ సంఘం జిల్లా నేత పూనెం సత్యనారాయణ మాట్లాడారు. అంగన్వాడీల ఐకమత్యాన్ని ఆయన కొనియాడారు. అంగన్వాడీల పోరాటాలకు తమ మద్దతు ఎల్లప్పుడు ఉంటుందని ఆయన పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ జిల్లా కమిటి సభ్యులు సున్నం రంగమ్మ, గిరిజన సంఘం నాయకులు పులి సంతోష్ కుమార్, యూటిఎఫ్ నాయకులు సోడి నాగేశ్వరరావు, డివి సత్యనారాయణ, అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ మండల కార్యాదర్శి ముసురు రాజేశ్వరి, అంగన్వాడీ కార్యాకర్తలు, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ ఆత్మీయ కలయిక



గాజువాక ఫిబ్రవరి 4,ప్రభాతవార్త

గాజువాక గవర్నమెంటు జెడ్.పి.పి.హైస్కూల్‌లో 1990-1991లో కలసి చదువుకున్న పూర్వ విద్యార్థులు కరణంరెడ్డి నరసింగరావు, సిరసపల్లి నూకరాజు, చట్టి గోపి, అనిల్ తదితరులు ఆదివారం ఉదయం హైస్కూల్‌లో ఆత్మీయంగా కలుసుకున్నారు. యారాడ బీచ్ పార్కులో పిక్నిక్ ఏర్పాటు చేసి అందరూ కలసి ఆట పాటలతో సరదాగా గడిపారు. అనంతరం అందరూ కలసి భోజనాలు చేశారు. వృత్తి రీత్యా కొంతమంది విదేశాలకు వెళ్లి తిరిగి వచ్చి ముప్పై మూడేళ్ల తరువాత అందరినీ కలుసు కోవడం చాలా ఆనందంగా వుందని ప్రసాద్ తదితరులు అన్నారు. ప్రతి ఏడాది ఫిబ్రవరిలో నెల మొదటి వారంలో అందరం కలుసుకోవాలని నిర్ణయించారు. దువ్వాడ ఏఎస్ఐ నరసింగరావు, డిజిటల్ ఎక్స్‌ప్రెస్ ఓనర్ బాలకుమార్, గంగవరం పల్లేటి.రాజు, నూకరాజు, మోహన్, రబ్బాని, జబ్బర్, మోహన్, శంకర్, రామకృష్ణగౌడ్, అంజి, మల్లేశ్వరరావు, కామేశ్వరరావు, సతీష్, తాతారావు తదితరులు పాల్గొన్నారు.

## ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడును కలిసిన విద్యుత్ శాఖ సిబ్బంది

గొలుగొండ, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త



విద్యుత్ శాఖ యూనియన్ ద్వారా రూపొందించిన ఆర్థిక సంవత్సర డైరీ క్యాలెండర్లను ఉప ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. ఇండియా నర్సీపట్నం డివిజన్ విద్యుత్ శాఖ ద్వారా రూపొందించిన ఈ ఏడాది నూతన క్యాలెండర్, డైరీలను ఉప ముఖ్యమంత్రిచే సిబ్బంది ఆవిష్కరింప చేశారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం డివిజన్ విద్యుత్ శాఖ అధికారులు, సహాయక సిబ్బంది పాల్గొన్నారు.

## ముగిసిన కార్మిక చైతన్య బస్సుయాత్ర

పీఎం పాలెం, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త



జనవరి 6-1-2024 నుండి శ్రీకాకుళం జిల్లా టెక్కలి నియోజకవర్గం నుండి చిత్తూరు జిల్లా కుప్పం నియోజకవర్గం వరకు చంద్రన్న కార్మిక చైతన్య బస్సుయాత్ర సుమారుగా 3347 కిలోమీటర్ల మేర కార్మిక చైతన్య బస్సుయాత్ర నేటితో ముగిసింది. ఈ యాత్ర రాష్ట్ర టిఎన్టియుసి అధ్యక్షులు గౌరవనీయులు గొట్టుముక్కల రఘురామరాజు నాయకత్వంలో ప్రారంభమైంది. రాష్ట్రవ్యాప్తంగా ఆర్గనైజేడ్ అన్ ఆర్గనైజేషన్ సెక్టార్ కార్మికుల సమస్యలపైన ప్రతి జిల్లాలోనూ ప్రతి నియోజకవర్గంలో ఈ యాత్ర సాగింది. టెక్కలి నియోజకవర్గంలో రాష్ట్ర తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు అచ్చంనాయుడు పార్లమెంట్ సభ్యులు కింజరపు రామ్మోహన్ నాయుడు ప్రారంభించారు. వాటి నుండి నేటి వరకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆయన ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పాదయాత్ర సమయంలో ప్రతి ఉద్యోగిని ప్రతి కార్మికుడిని ప్రతి నిరుద్యోగుడిని కలిసి మాట్లాడిన సందర్భాల్లో ఉద్యోగుల సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చాడు. కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులందరినీ పెర్మనెంట్ చేస్తానని హామీ ఇచ్చాడు అదేవిధంగా బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వెల్ఫేర్ బోర్డ్ నిధులన్నీ సంక్షేమం కోసం ఖర్చు చేస్తానని హామీ ఇచ్చాడు ఇవేవీ చేయకుండా బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వెల్ఫేర్ బోర్డు సంబంధించిన రెండు వేల కోట్ల రూపాయలు దారి మళ్లించిన సంగతి ప్రజలందరికీ తెలుసు. ఈ బస్సుయాత్ర ప్రతి కార్మికుడిని కలుసుకుని అదృష్టం కలిగించిందని మాకు చాలా తృప్తినిచ్చింది. ఈ యాత్ర ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఒక అహంకారి ముఖ్యమంత్రి చేతిలో బంద్ అయింది. అహంకారి చేతిలో కార్మికులందరూ సతమతమవుతున్నారు. టిఎన్టియుసి ద్వారా కార్మికులందరినీ యాత్ర సందర్భంగా కలుసుకొని వారికి భవిష్యత్తులో అండగా ఉంటామని చెప్పడానికి చాలా గర్వంగా ఉంది ఎందుకంటే ఈ అహంకారి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డిని కార్మికుల లోకమంతా ఏకమై ఓడించాలని ఈ యాత్ర సాగింది. కార్మికులు విజ్ఞతులైవారు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని కూల్చి కార్మికుల ఆత్మగౌరవం ఉద్యోగుల ఆత్మగౌరవం నెగ్గే విధంగా ఉంటుందని టెక్కలి నుండి కుప్పం వరకు మా యాత్రకు వచ్చిన స్పందన బట్టి మాకు అర్థమవుతుంది కార్మికులందరూ పార్టీలు గతీతంగా ప్రాంతాలుగాతీతంగా కులాలకతీతంగా ఏకమై ప్రజాస్వామ్య బద్ధమైన ప్రభుత్వాన్ని చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఎన్నుకోవడానికి సిద్ధంగా ఉన్నారని కార్మికుల పక్షాన టిఎన్‌టియుసి నాయకత్వంతో సమర్థవంతమైన యాత్ర ముగింపు జరిగిందని మీ ద్వారా కార్మికుల లోకానికి తెలియపరచుకుంటున్నానన్నారు.ముఖ్యఅతిథిగా కుప్పం నియోజకవర్గం ఇన్‌చార్జి పి.సి.మునిరత్నం నాయుడు పాల్గొన్నారు. టిఎన్టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జోన్-1 ఇన్చార్జి కోగంటి లెనిన్‌బాబు, టిఎన్టియుసి రాష్ట్ర ఉపాధ్యక్షులు, టిఎన్‌టియుసి జోన్-2 ఇన్‌చార్జి సబ్బతి ఫణేశ్వరరావు, టిఎన్‌టియుసి రాష్ట్ర ఉపాధ్యక్షులు పరుచూరి ప్రసాద్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జోన్ ఫోర్ ఇన్‌చార్జ్ అబ్బూరి సింధుజ, రాష్ట్ర అమాలి నాయకులు లింగంపల్లి మోహన్ రావు, రాష్ట్ర టిఎన్టియుసి ప్రధాన కార్యదర్శి జోన్-3 ఇంచార్జ్ రెంటపల్లి శ్యామ్, రాష్ట్ర టిఎన్టిసి ప్రధాన కార్యదర్శి అశోక్ కుమార్, జోన్ ఫైవ్ ఇన్‌చార్జ్ రాష్ట్ర టిఎన్టిఈసి ఉపాధ్యక్షులు అంబురి మల్లికార్జున రావు, టిఎన్టియుసి రాష్ట్ర ట్రెజరర్ ఆకుల సూర్య ప్రకాష్ టిఎన్‌టియుసి సభ్యులు పాల్గొన్నారు.

## టిడిపి ప్రభుత్వ హయాంలో మన్యం అభివృద్ధి

### విశాఖ ఉమ్మడి జిల్లా అధికారి ప్రతినిధి కొట్టగుళ్లి సుబ్బారావు



పాడేరు,ఫిబ్రవరి4,ప్రభాతవార్త

పాడేరు మండలం బర్సింగి పంచాయితీలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలతో విశాఖ ఉమ్మడి జిల్లా అధికారి ప్రతినిధి కొట్టగుళ్లి సుబ్బారావు అధ్యక్షతన బాబు షూరిటీ భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ వల్ల గ్రామస్థాయిలో రోడ్లు, పెంకుటిల్లు, విద్యుత్ దీపాలు స్తంభాలు, కాఫీ మొక్కలు, సబ్సిడీ రూపంలో ట్రాక్టర్లు, వ్యవసాయ పనిముట్లు, అంగన్వాడి సెంటర్, ట్రైబల్ వెల్ఫేర్ స్కూల్లో మధ్యాహ్న భోజన పథకం, డ్వాక్రా సంఘాలు పథకాలు తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం నారా చంద్రబాబు నాయుడుతోనే అమలు జరిగిందన్నారు. 2024లో మన ప్రభుత్వ తెలుగుదేశం పార్టీ వచ్చిన తర్వాత చంద్రబాబు నాయుడు గారు ఆరు సంక్షేమ పథకాలు ఇచ్చేటటువంటి గుర్తుచేస్తూ ప్రజల్ని తెలిపారు. రానున్న ఎలక్షన్స్‌లో తెలుగుదేశం పార్టీ గెలుపు కోరారు. ఈ కార్యక్రమంలో వంజంగి కాంతమ్మ, ఎక్స్ జెడ్పీ చైర్మన్. ఎక్స్ మార్కెట్ చైర్మన్ బొర్రా విజయరాణి మాట్లాడుతూ మహిళలకు భవిష్యత్తు, మహిళలకు రక్షణ, మహిళలు గుర్తించి రాజకీయాన్ని పిలిచినటువంటి ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కొరబోయిన, మాజీ ఎంపీటీసీ సిదరి సుబ్బారావు, మాజీ సర్పంచ్ సీదరి లక్ష్మి, మాజీ సర్పంచ్ వర్తన పిన్ని దొరగారు, సంస్కృతి విభాగము నాగబ్బాయి, టీఎన్ఎస్ఎఫ్ వినోద్, తెలుగు యువత బాలు, రాంబాబు, కొండబాబు, మధు, రాజు, దివాకర్, తెలుగు మహిళ వాలు అధిక సంఖ్యలో పాల్గొని బర్సింగి గ్రామ పెద్దలు పాల్గొని ఈ కార్యక్రమం విజయవంతం చేశారు.

## శాఖ గ్రంథాలయంలో చదవడం మాకిష్టం

నర్సీపట్నం, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త




నర్సీపట్నం శాఖ గ్రంథాలయంలో ఆదివారం చదవడం మాకు ఇష్టం కార్యక్రమాన్ని గ్రంథాలయాధికారిణి పి.దమయంతి అధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లల చేత నీతి కథలు చదివించి అందులో నీతిని బోధించారు. ప్రముఖ క్రీడాకారులు, నటీమణులు క్యాన్సర్ మహమ్మారిని ఏవిధంగా అధిగమించారో వివరించారు. పరిస్థితులను ఎదుర్కొనే సమయంలో ఏ విధంగా ధైర్యంగా ఉండాలని అంశంపై విపులంగా వివరించారు.

## న్యాయవాదుల గుమస్తాల అసోసియేషన్ సమావేశం



నర్సీపట్నం, ఫిబ్రవరి 4,ప్రభాతవార్త

నర్సీపట్నం న్యాయవాదుల గుమస్తాల అసోసియేషన్ సమావేశం ఆదివారం పాత కోర్టు ఆవరణలో నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా వి.హనుమంత రావు, ప్రెసిడెంట్గా టి.ప్రసాద్, వైస్ ప్రెసిడెంట్‌గా బి.బాపిరాజు, సెక్రటరీగా డి.రమణ, జాయింట్ సెక్రటరీగా ఆర్.తిరుపతయ్య, కోశాధి కారిగా జి.తాతాలు, ఆర్గనైజేషన్ కె.నూకరాజు, సాయి, రాజబాబు, గణేష్, దారబాబు, లక్ష్మణ రావు, కన్నయ్య, నాయుడు, అప్పలనాయుడు పాల్గొన్నారు.

## మీకు సేవ చేసుకునే భాగ్యం సీఎం కల్పించారు : ఎమ్మెల్యే కంబాల జోగులు..

నక్కపల్లి, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త



ఎక్కడో మూడు జిల్లాలు దాటి ఈ ప్రాంత ప్రజలకు సేవ చేసేందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పంపిస్తే మీరు ఆదరిస్తున్న తీరు ఎంతో ఆనందాన్ని కలిగిస్తుందని రాజాం శాసనసభ్యులు, ప్రస్తుత పాయకరావుపేట నియోజకవర్గం వైఎస్ ఆర్సిపి సమన్వయకర్త కంబాల జోగులు అన్నారు. పరిచర్య కార్యక్రమంలో భాగంగా ఆదివారం పాయకరావుపేట శాసనసభ్యులు, ఎస్సీ ఎస్టీ అసెంబ్లీ



వెల్ఫేర్ కమిటీ చైర్మన్, రాజ్యసభ అభ్యర్థి గొల్ల బాబురావు నాయకత్వంలో మండల పార్టీ అధ్యక్షులు బొల్లి శెట్టి గోవిందు ఆధ్వర్యంలో ఎస్.రాయవరం మండలంలోని దార్లపూడి, చిన్నగుమ్ములూరు, పెట్టిగోళ్లపల్లి, రామయ్యపట్నం, పెద గుమ్ములూరు, కోరుప్రోలు, సోముదేవుపల్లి, భీమవరం పంచాయతీలలో ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, సీనియర్ నాయకులు కార్యకర్తలను కలిశారు. అనంతరం గోవింద్ నాయకత్వంలో పార్టీ నాయకులు కార్యకర్తలు కంబాల జోగులను ఘనంగా సత్కరించారు. మీ విజయానికి అందరం కలిసికట్టుగా పని చేస్తామని మిమ్మల్ని గెలిపించుకొని ముఖ్యమంత్రికి కానుక ఇస్తామని చెప్పారు. జడ్పిటిసి కాకర దేవి ఎంపీపీ లోవలక్ష్మి, వైస్ ఎంపీపీలు ఎంపీటీసీలు సర్పంచులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.



**చోడవరం మండలం రాయపురాజుపేట గ్రామంలో నూతన సచివాలయం, హెల్త్ సెంటర్, కమ్యూనిటీ హాల్, జలజీవన్ మిషన్ ఇంటింటి కుళాయి ప్రారంభోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ విప్, చోడవరం శాసనసభ్యులు కరణం ధర్మశ్రీ -చోడవరం, ప్రభాతవార్త**

## సీరం నరసింహమూర్తిని పరామర్శించిన ఎమ్మెల్యే కంబాల జోగులు...



నక్కపల్లి, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త

నక్కపల్లి వైఎస్ఆర్సిపి మండల పార్టీ అధ్యక్షులు సీరం నరసింహమూర్తిని పాయకరావుపేట నియోజకవర్గం శాసనసభ్యులు కంబాల జోగులు ఆదివారం పరామర్శిం చారు. త్వరగా కోలుకోవాలని పార్టీ కార్యక్ర మాలు పాల్గొని ఆకాంక్షించారు. ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై ఆసుపత్రి నుంచి ఇంటికి చేరి విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలిసినదే! ఆయనతో పాటు పరామర్శించిన వారిలో జిల్లా వ్యవసాయ మండల చైర్మన్ చిక్కాల రామారావు, పార్టీ నాయకులు బొలిశెట్టి గోవిందు లంకా సూరిబాబు, లొడగల చంద్రరావు, ఎరుపల్లి నగేష్, మధు వర్మ, కొణతాల శ్రీను, పుట్టా సుధాకర్ ఉన్నారు.

## విద్యుత్ షాక్‌తో హాస్టల్ విద్యార్థి మృతి

### తల్లిదండ్రులు ఆందోళన.. విచారణ జరపాలంటున్న ప్రజా సంఘాలు

గొలుగొండ, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త



అనకాపల్లి జిల్లా గొలుగొండ మండలం జోగుంపేట కాలనీలో ఉన్న ఎస్సీ హాస్టల్‌లో ఏడో తరగతి విద్యార్థికి విద్యుత్ షాక్ తగిలి మృతి చెందాడు. జోగుంపేట హైస్కూల్లో ఏడో తరగతి చదువుతున్న తూబిరి దావీద్ రాజు జోగుంపేట హాస్టల్‌లో ఉంటూ చదువుకుంటున్నాడు. ఆదివారం కావడంతో తన బట్టలను ఉతుక్కొని మేడపై ఆరబెట్టడానికి వెళ్లిన సందర్భంలో విద్యుత్ శాఖ తగిలినట్లు తోటి విద్యార్థి చెబుతున్నారు. బట్టలు ఆరబెట్టే సమయంలో విద్యుత్ శాఖ తగిలిందని షాకుకు గురైన దావీద్ రాజు అక్కడ అక్కడే కుప్పకూలినట్లు చెప్పుకొస్తున్నారు. ఈ సమాచారాన్ని హాస్టల్లో తెలియజేయడంతో హుటాహుటిన నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి తరలించినప్పటికీ దావీద్ రాజు మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. వార్డెన్ మద్దు అప్పారావు నిర్లక్ష్యంతోనే ఈ ప్రమాదం జరిగినట్లుగా సిపిఐ, ఎమ్మార్పీఎస్ తీవ్ర ఆరోపణలు చేస్తున్నాయి. గతంలో విద్యుత్శాఖకు తగిలిన సంఘటనలో ఉన్నాయని అయినప్పటికీ వార్డెన్ నిర్లక్ష్యంగా వ్యవహరించారని మీరు ఆరోపిస్తున్నారు. తక్షణం విచారణ చేపట్టి వార్డెన్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని వీరి డిమాండ్ చేస్తున్నారు. అయితే విద్యార్థి తల్లిదండ్రులు బోరున విలపిస్తూ తమ బిడ్డ మృతికి కారణాలపై విచారణ జరపాలనదే తమ డిమాండ్‌గా కూడా చెబుతున్నారు. జరిగిన సంఘటనపై గొలుగొండ ఎస్సై కృష్ణారావు ప్రాథమిక విచారణ కూడా నిర్వహించారు. హాస్టల్లో విచారణ చేసి ఈ పట్నం ఏరియా ఆసుపత్రిలో మృతదేహం వద్ద కూడా వివరాలను సేకరిస్తున్నట్లు తెలిపారు. ఏది ఏమైనప్పటికీ విద్యుత్ షాక్‌తో విద్యార్థి మృతి చెందడం తల్లిదండ్రులకు తీవ్ర సోకాన్నే మిగిల్చిందని చెప్పవచ్చు. అయితే హాస్టల్ వార్డెన్ విద్యుత్ తగిలిన వెంటనే ఏరియా ఆసుపత్రికి తరలించామని, మేడ పైకి ఎవరు వెళ్లకుండా ముళ్ళకంచిని కూడా ఏర్పాటు చేసినట్లు చెబుతున్నారు. విద్యుత్ శాఖ విషయమై గతంలో విద్యుత్ శాఖ ఏఈకి ఫిర్యాదు చేసినప్పటికీ పరిశీలించలేదని ప్రమాదం పొంచి ఉందని పలుమార్లు ఫిర్యాదు చేశామన్నారు విద్యుత్ షాక్ విషయమై విద్యుత్ శాఖ అధికారులు నిర్లక్ష్యంపై కూడా పలు విమర్శలు వినిపిస్తున్నాయి. ఏది ఏమైనా విద్యార్థి మృతి హాస్టల్ వార్డెన్ నిర్లక్ష్యానికి, విద్యుత్ శాఖ అధికారుల అలక్ష్యానికి మధ్య విద్యార్థి ప్రాణాలు విడిచాడని చెప్పవచ్చు. ఈ సంఘటనపై విద్యార్థి తల్లిదండ్రులు గోల్కొండ స్టేషన్‌కు ఫిర్యాదు అందజేశారు. ఈ ఫిర్యాదుపై సమగ్ర విచారణ చేస్తామని కృష్ణారావు తెలిపారు.

## హైకోర్టులో స్టే ఉన్న భూ తగాదా గ్రామంలో పోలీసులు వచ్చి వెళ్లడంతో విధ్వంసం

పాడేరు,ఫిబ్రవరి4,ప్రభాతవార్త



ఆ గిరిజన గ్రామానికి వెళ్లి రావడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారనే అనుమానంతో గ్రామంలో చొరబడి విధ్వంసం సృష్టించిన సంఘటన పెదబయలు మండలం ఎర్రబయలు గ్రామంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. భూ తగాదా ఆ గిరిజన గ్రామాల మధ్య చిచ్చు పెట్టింది. అల్లూరి సీతారామరాజు జిల్లా పెదబయలు మండలం ఎర్రబయలు గ్రామస్తులు పక్కనే ఉన్న 29 ఎకరాల భూమిలో సాగు చేసుకుంటున్నారు. ఇదే భూమిపై జి.మాడుగుల మండలం గొందిపల్లి, తులం, పెదబయలు మండలం లిచ్చాబు, వనగరాయి గ్రామస్తులు తిరుగుబాటు చేస్తున్నారు. ఏళ్ల తరబడి ఈ భూమిపై వివాదం రగులుతూనే ఉంది. ఎర్రబయలు స్థానికులకు భూ పత్రాలు ఉండటంతో హైకోర్టులో స్టే నడుస్తోంది. ఇదే క్రమంలో ఓ వర్గం ఈ భూమిపై కొలతలు తీసుకోవడంతో శుక్రవారం స్పందనలో ఫిర్యాదు చేశారు. దీన్ని విచారించేందుకు పోలీసులు గ్రామానికి వచ్చారు. అయితే దగ్గర్లో కోడిపందాలు జరుగుతున్నాయన్న సమాచారంతో పోలీసులు అక్కడి నుంచి వెళ్లిపోయారు. ఇదే అదనుగా పోలీసులకు తమపై ఫిర్యాదు చేస్తారా అంటూ గొందిపల్లి, తులం గ్రామస్తులు ఒక్కసారిగా ఎర్రబయలు గ్రామంలోకి చొరబడ్డారు. మహిళలు, పురుషులు, పిల్లలు సైతం కర్రలతో వీరంగం సృష్టించారు. ఇళ్లతోపాటు వాహనాలు, ఎలక్ట్రిక్ సామాన్లు ఇలా దొరికిన దాన్ని విధ్వంసం చేశారు. అడ్డొచ్చిన వారిని కర్రలతో బాదడంతో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. జరగాల్సిన నష్టం జరిగిన తర్వాత పోలీసులు గ్రామానికి చేరుకున్నారు. క్షతగాత్రులను పాడేరు ఆస్పత్రికి తరలించారు. ఎస్సై తన సిబ్బందితో వస్తుండగా ధ్వంసం చేసిన వారంతా అడ్డగించడంతో ఎస్ఐ ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఈ ప్రాంతం నుంచి వెళ్లకపోతే అందరిపై కేసులు నమోదు చేస్తామని ఎస్సై హెచ్చరించడంతో అక్కడ నుంచి వెళ్లిపోయారు.



## బంగారం స్మగ్లింగ్

### నిఘా వేసిన టాస్క్ ఫోర్స్ పోలీసులు -ఆనందపురం పీఎస్ పరిధిలో దాడులు -815 గ్రాముల బంగారు బిస్కెట్లు స్వాధీనం

(విశాఖ క్రైమ్ -ప్రభాతవార్త)



విశాఖ నగరం మీదుగా బంగారం అక్రమ రవాణా జరుగుతుంది. ఈ మేరకు సిటీ టాస్క్ ఫోర్స్ పోలీసులు నిఘా వేసి బంగారం స్మగ్లింగ్ గ్యాంగ్‌ను చాకచక్యంగా పట్టుకున్నారు. ఆనందపురం పోలీస్ స్టేషన్ పరిధిలో భీమిలి క్రాస్ రోడ్, చెక్ పోస్ట్ వద్ద అక్రమంగా బంగారంని రవాణా చేస్తున్నట్టు టాస్క్ ఫోర్స్ పోలీసులకు సమాచారం అందింది. ఈ మేరకు విశాఖ నగర పోలీస్ కమిషనర్ రవిశంకర్, ఎస్.బి ఏడిసిపి నాగేంద్రుడు ఆదేశాల మేరకు శనివారం టాస్క్ ఫోర్స్ ఏసిపి త్రినాథరావు ఆధ్వర్యంలో సిటిఎస్ సిఐ మల్లేశ్వరరావు తన సిబ్బందితో కలిసి సదరు ప్రదేశంలో దాడి చేశారు. ఈ మేరకు ఇద్దరు వ్యక్తులను అదుపులోనికి తీసుకున్నారు. వారి నుండి నుండి 815 గ్రాముల విలువ జేసే 7 బంగారు బిస్కెట్లు, రూ 2 వేలు, సిల్వర్ బ్రాక్లెట్, రెండు ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. విచారణ నిమిత్తం నిందితులను ఆనందపురం పోలీసులకు అప్పగించారు.

## రాజయ్యపేటలో ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం



నక్కపల్లి, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త

నక్కపల్లి ఎస్.రాయవరం మండలాల్లో రాజయ్యపేట, రేవు పోలవరంలో రేవు పోలవరం గ్రామానికి చెందిన యజ్జల బంగారుచిట్టి తన తల్లి ముసలమ్మ చారిటబుల్ ట్రస్ట్ జనసేన పార్టీ ఆధ్వర్యంలో ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని నిర్వహించి గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఆదివారం స్థానిక తుఫాన్ భవనం వద్ద వైజాగ్ మెడికవర్ ఆసుపత్రి స్పెషలిస్ట్ డాక్టర్ల బృందం వచ్చి గ్రామంలో ఉన్న మత్స్యకార కుటుంబాలకు మరి ఇతర గ్రామాల ప్రజలకు వందలాది మందికి పలు పరీక్షలు నిర్వహించారు. ఈ శిబిరాన్ని పాయకరావుపేట జనసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ గెద్దం బుజ్జి, నక్కపల్లి మండలం జడ్పిటిసి గోసల కాసులమ్మ, నక్కపల్లి జనసేన పార్టీ మండల పార్టీ అధ్యక్షులు సుధాకర్, ఎంపీటీసీ పిక్కి సత్తియ్యల చేతుల మీదుగా ప్రారంభించారు. మత్స్యకారు గ్రామాలకు బంగారు చిట్టి అందిస్తున్న సేవలను వారు అభినందించారు. జనసేన పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పిక్కి కోదండరావు, (బుజ్జి) టీడీపీ గ్రామ శాఖ అధ్యక్షులు పిక్కి గంగరాజు, వాసపల్లి నూకరాజు, పిక్కి చిన్నారి, కిరణ్, గోపి, గుర్రన్న, బాబ్జి, తాతీలు, కోటి అప్పలరాజు, కొండలరావు, శ్రీను, మహేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.



**బాబు ష్యూరిటీ.. భవిష్యత్ గ్యారెంటీ అనే కార్యక్రమంలో భాగంగా మండల పార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ నాయకత్వంలో టౌన్ పార్టీ అధ్యక్షులు అడ్డూరి లోవరాజు ఆధ్వర్యంలో ఇంటింటికి భవిష్యత్తు ప్రణాళికను తెలియజేస్తూ ప్రచారం నిర్వహించిన దృశ్యం... టిడిపి నాయకులు మీగడ సత్యనారాయణమూర్తి, కర్రి వెంకట సత్యనారాయణ, అల్లాడ తాతారావు, సన్యాసిరావు, రాము, మీసాల ఉమామహేశ్వరరావు, నగిరెడ్డి వెంకటరమణ, కక్కిరాల సురేష్, నున్న కాశీ విశ్వనాథ్, పెద్దిరెడ్డి రమేష్, కొప్పిశెట్టి వీరబాబు, పచ్చిపులుసు నాగేశ్వరరావులతోపాటు పలువురు ఉన్నారు...( నక్కపల్లి, ప్రభాతవార్త)**



# పేద విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి విద్య

## విద్యార్థుల ఉజ్వల భవిత కోసం జగన్ మళ్లీ సీఎం కావాలి -మా పార్టీ పొత్తు ప్రజలతోనే ఎంపీ విజయసాయి రెడ్డి

విశాఖపట్నం,ఫిబ్రవరి 4, ప్రభాతవార్త ప్రతినిధి

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతునన విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి నాణ్యమైన విద్యను అందించేందుకు జగన్ మళ్లీ సీఎం కావాలని రాజ్యసభ సభ్యులు వి.విజయసాయి రెడ్డి పేర్కొన్నారు. పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడానికే ప్రభుత్వం స్విట్జర్లాండ్ దేశపు ఐబీ (ఇంటర్నేషనల్ బాకలారేట్)తో ఒప్పందం కుదుర్చుకుందన్నారు. సోషల్ మీడియా వేదికగా ఆదివారం పలు అంశాలు ఆయన వెల్లడించారు. ఈ ఒప్పందం ద్వారా అంతర్జాతీయంగా గుర్తింపుపొందిన ఐబీ కరిక్యులం ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశ పెట్టనున్నట్లు ఆయన తెలిపారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం సీఎంజగన్ సారథ్యంలో వైఎస్సార్ పార్టీని ప్రజలు గెలిపించుకోవాలని కోరారు. మా పార్టీ పొత్తు కేవలం ప్రజలతోనే ఉంటుందన్నారు. ఈ విషయం పలు మార్లు ఉద్ఘటించారన్నారు. జగన్ **మిగతా 8లో**




విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
26
వార్త
సోమవారం, 5 ఫిబ్రవరి, 2024



# విశాఖపై విషం చిమ్మొద్దు


8లో

రాష్ట్ర ప్రయోజనాలు కాపాడండి -నాలుగున్నర ఏళ్లలో ఎంతో పురోగతి -పెద్ద ఎత్తున పరిశ్రమలు ఏర్పాటు, ఉపాధి కల్పన -రైల్వే జోన్‌కోసం భూమి ఎప్పుడో ఇచ్చాం -ఎక్కడైనా చర్చకు సిద్ధం -రాష్ట్ర ఐటీ, పరిశ్రమలశాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్

నా తలరాత జగన్ రాస్తారు.. పార్టీ నిర్ణయానికి కట్టుబడి ఉంటా **8లో**

మూడవ రోజు రసవత్తరంగా....

# భారత్ - ఇంగ్లాండ్ టెస్ట్ మ్యాచ్



## టీమ్ ఇండియా 255 ఆలౌట్...... ఇంగ్లాండ్ టార్గెట్ 399 -శుభ్‌మన్‌గిల్ సెంచరీ

విశాఖసిటీ, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త

విశాఖ వేదికగా భారత్ - ఇంగ్లాండ్‌తో జరుగుతున్న రెండో టెస్టులో మూడొవ రోజు రసవత్తరంగా సాగింది. భారత్ నిర్దేశించిన పరుగుల లక్ష్య చేదనలో ఆట ముగిసే సమయానికి ఇంగ్లాండ్ వికెట్ నష్టానికి 67 పరుగులు చేసింది. ఇంగ్లాండ్‌తో జరుగుతున్న రెండో టెస్టులో టీమ్ ఇండియా సెకండ్ ఇన్నింగ్స్‌లో 255 పరుగులకు ఆలౌటైంది. ప్రత్యర్థి ముందు 399 పరుగుల లక్ష్యాన్ని ఉంచింది. తొలి ఇన్నింగ్స్‌లో రోహిత్ సేన 143 అధిక్యం సాధించింది. రెండో **మిగతా 8లో**

# కారుబాటగా మారిన కాలిబాట

కేవలం 23రోజుల వ్యవధిలో గిరి గ్రామాలకు చదునైన మార్గం -నాడు కాలిబాటలో డిప్యూటీ సీఎం బూడి -పర్యటన తన వాహన శ్రేణిలో పరిశీలన


8లో

# 46వ వార్డు టీడీపీ, జనసేన నుంచి వైఎస్సార్సీపీలో చేరికలు

కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించిన కెకె రాజు


8లో

# పశ్చిమ నియోజకవర్గంలో అభివృద్ధికి పెద్దపీట

40వ వార్డులో పలు సిసి రోడ్లు నిర్మాణం


8లో

# పెందుర్తిలో మళ్లీ అదీప్‌కే గెలుపు పగ్గాలు!



క్షేత్రస్థాయిలో బలమైన ముద్ర -నిత్యం ప్రజలతో మమేకం -పవన్ పోటీ చేసినా అదీప్‌దే విజయం!

గోపాలపట్నం, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త

పెందుర్తి నియోజకవర్గ సిట్టింగ్ శాసన సభ్యుడు అన్నంరెడ్డి అదీప్‌రాజ్ గెలుపు దిశగా సాగిపో తున్నారు. గత ఎన్నికలలో విజయభేరి మోగించిన అదీప్ తన మార్కుతో మరోమారు గెలుపు మార్గాన్ని సుగమం చేసుకుంటున్నారు. నిత్యం ప్రజలతో మమేకమవడం, వారి సాధక బాధకాలను అర్థం చేసుకుని **మిగతా 8లో**

# ఆడారి ఆనంద్‌కుమార్ ఆధ్వర్యంలో వైఎస్సార్సీపీలో భారీగా చేరికలు




8లో

# ఏపి జిఎస్‌డబ్ల్యుఎస్ ఉద్యోగుల జేఏసీ ఏర్పాటు

డెమోక్రటిక్ జాయింట్ యాక్షన్ కమిటీగా నామకరణం


8లో

# హంతకుడు ఎవరు...!


8లో

అనుమానితులు సుబ్రహ్మణ్యం గంగారాం, దుర్గాప్రసాద్

గంగారామా లేక ప్రసాదా...? -నిందితుడ్ని గుర్తించామని వెల్లడించినప్పటికీ ఏదో సందిగ్ధం -ఇద్దరిలో ఒకరైనా దొరికితే మిస్టరికి తెర పడినట్టే -సుబ్రహ్మణ్యం గంగారాం చుట్టే అనుమానాలు...! -మధురవాడలోనే ఫ్లాట్ల గొడవే హత్యకు కారణం -తహశీల్దార్ రమణయ్య హత్య కేసులో పోలీసుల దర్యాప్తు వేగవంతం

# విశాఖలో సందడి చేసిన భామాకలాపం-2 చిత్రబృందం

16న ఓటీటీలో విడుదలకు అన్ని ఏర్పాట్లు సిద్ధం


8లో






# ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంపై జీవీఎంసీ కమిషనర్ సమీక్ష


8లో




## పశ్చిమ నియోజకవర్గంలో అభివృద్ధికి పెద్దపేటీ

విశాఖపట్నం, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త

పశ్చిమ నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు ఆదివారం ఉదయం 40వ వార్డు పరిధిలో కార్పొరేటర్ గుండపు నాగేశ్వరావు, వరపల వహేష్ ఆధ్వర్యంలో శివాలయం నుంచి షిప్ యార్డ్ కాలనీలో వరకు రూ. 19,80,000 రూపాయలతో సిసి రహదారుల నిర్మాణినికి ఏకేసీ కాలనీ లో సిసి రహదారులు క్రాస్ కల్వర్టు నిర్మాణానికి 19,95,000 రూపాయలతో నిర్మాణానికి, కల్వర్ట్ డ్రైన్ నిర్మాణానకికి 16,00,000 రూపాయలతో శంకుస్థాపన చేశారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిధిగా పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ పాల్గొన్నారు. అనంతరం 62వ వార్డు త్రినాధపురంలోని హనుమాన్ టెంపుల్ నుంచి రూ. 49,60,000రిటర్నింగ్ వాల్, సామాజిక టాయిలెట్స్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఆడారి ఆనంద్‌కుమార్ మాట్లాడుతూ నియోజకవర్గంలో అభివృద్ధికి పెద్దపీట వేయడం జరిగిందని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. కొన్ని కొట్ల రూపాయలతో నియోజకవర్గంలో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని మిగిలిన పనులు కూడా త్వరలోనే చేపట్టడం జరుగుతుందని ఆయన హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో మండల క్లస్టర అధ్యక్షులు కన్వీనర్తుల, ఆర్పీలు వైఎస్ఆర్సిపి సినాయర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆడారి ఆనంద్‌కుమార్ ఆధ్వర్యంలో వైఎస్సార్సీపీలో భారీగా చేరికలు

విశాఖపట్నం, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త

వైఎస్ఆర్సిపీ పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ సమక్షంలో వైఎస్ఆర్‌సీపీలో భారీగా మహిళలు, యువకులు చేరారు. ఆదివారం ఉదయం 62వ వార్డులో వార్డు కార్పొరేటర్ బల్ల లక్ష్మణరావు వార్డు అధ్యక్షుడు బి శెట్టి గణేస్‌కుమార్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ హుదూద్ కాలనీ, గ్రామపెద్దలు ముఖ్య నాయకుల సమక్షంలో భారీగా 80మంది వరకు మహిళలు, యువకులు వైఇస్ఆర్సిపీలో చేరారు. ఈమేరకు ఆడారి ఆనంద్‌కుమార్ వారిని పార్టీ కండువ వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీని నమ్ముకునే ప్రతి కార్యకర్తకు న్యాయం జరుగుతుందని భరోసా ఇచ్చారు. రానున్న ఎన్నికల్లో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిని మరల మన ముఖ్యమంత్రి చేసుకుంటే సంక్షేమ పదకాలు కొనసాగుతాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ వార్డు స్థాయిలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపు నిచ్చారు. ఈకార్యక్రమంలో గ్రామ పెద్దలు, వైసీపీ ముఖ్యనాయకులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు స్థానిక ప్రజలు యువకులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## కారుబాటగా మారిన కాలిబాట

విశాఖపట్నం, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త

మండలంలోని చింతలపూడి గిరిజన పంచాయితీలో గిరిజన ప్రాంతంలో మరోసారి డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు పర్యటించారు. సమ్మెద నుంచి సుమారు 5కిలోమీటర్లు మేర దూరంలో ఉన్న బొడిగురువు నేరెళ్ళపూడి వరకు గతంలో కాలిబాటన గిరిజనులు, తమ రాకపోకలు సాగించే వారు గతంలో ఈ మార్గం గుండా మంత్రి పర్యటించినప్పుడు కాలినడకన ఆయా ప్రాంతాలకు చేరుకుని పరిస్థితులను పర్యవేక్షించి అధ్యయనం చేసుకుని 2కోట్ల రూపాయల నిధులతో కొత్త రోడ్డుకు శంఖుస్థాపన చేశారు. కేవలం 23రోజుల కాల వ్యవధిలో కాల వ్యధిలోనే ఈ రోడ్డు పూర్తి చేసి నేడు అదే మార్గం గుండా తన కారులో వాహనశ్రేణితో 5కిలోమీటర్లు ప్రయాణం చేసి మేరబోడిగురవ నేరెళ్ళపూడి గ్రామాలకు చేరుకొని గ్రామ ప్రజలను మరోసారి పలకరించారు రోడ్డు మార్గం ఏర్పడటంతో గరిపుర ప్రజలు హర్షం వ్యక్తం చేసి మంత్రికి బ్రహ్మరథం పట్టారు. ఈకార్యక్రమంలో జెడ్పీటీసీ కర్రీ సత్యం, వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు కిలపర్తి భాస్కరరావు ఎంపీపీ కిలపర్తి రాజేశ్వరి, మండల పార్టీ అధ్యక్షులు బూరె బాబురావు, మండల యువజన విభాగం అధ్యక్షుడు కర్రీ సూరినాయుడు, నాయకులు ప్రతినిధులు, వైఎస్ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఏపి జిఎస్‌డబ్ల్యుఎస్ ఉద్యోగుల జేఏసీ ఏర్పాటు

విశాఖపట్నం, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త

విజయవాడ ఏపీ జిఎస్‌డబ్ల్యుఎస్ ఉద్యోగుల జేఏసీ ఏర్పాటు చేయడం జరిగింది. డమోక్రటిక్ జాయింట్ యాక్షన్ కమిటీ (జెఏసి)గా నామకరణం చేశారు. డెమోక్రాటిక్ అసోషియేషన్ రిజిస్టార్ నెంబర్ 69/21 ఆద్వర్యంలో ఆంధ్రప్రదేశ్ గ్రామ వార్డు సచివాలయం ఉద్యోగులు సమస్యల పరిష్కారం కోసం ఏర్పాటు చేయటం జరిగింది. వైఈఈ జేఏసీలో 9ంఘాలు ఆదివారం జాయిన్ అవ్వటం జరిగింది. మిగత గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులు సంఘాలను కూడా ఆహ్వానించడం జరిగింది. ఈకార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు జి జోసెఫ్ కిషోర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి రాజ్యలక్ష్మి రాష్ట్ర ఉపాధ్యక్షులు జి కిరణ్‌కుమార్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు చాంద్‌బాషా ఎస్ బి వి జె రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బి సుగుణాకర్, రాష్ట్ర జాయింట్ సెక్రటరీ డిప సూర్య పాల్గొన్నారు. డెమొక్రటిక్ అసోసియేషన్ ఆఫ్ ఏపీ గ్రామవార్డు సచివాలయం ఉద్యోగుల సంఘం వార్డ సచివాలయం ఉద్యోగుల సంఘం కోరారు.

## విశాఖలో సందడి చేసిన భామాకలాపం 2 చిత్రబృందం

విశాఖపట్నం, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త

సీనియర్ హీరోయిన్ ప్రియమణి ప్రధాన పాత్ర పోషించిన భామాకలాపం సినిమా రెండేళ్ల క్రితం వచ్చి మంచి ఆదరణ పొందింది. ఆహా ఓటీటీ ప్లాట్‌ఫామ్ లో నేరుగా వచ్చిన ఈ చిత్రం ఫేమస్ అయింది. దీంతో ఈ చిత్రానికి సీక్వెల్‌గా భామాకలాపం 2 ఇప్పుడు వస్తోంది ఈ సినిమా ఓటీటీ స్ట్రీమింగ్ డేట్ కూడా ఖరారైంది భామాకలాపం 2సినిమా ఫిబ్రవరి 16నుంచి ఆహా ఓటీటీలో అలరించేందకు సిద్ధం అయింది. యూవీ ప్రమోషన్‌లో భాగంగా చిత్ర యూనిట్ విశాఖకు విచ్చేసారు. ఈసందర్భంగా చిత్రంలో ప్రధాన పాత్రలో నటించిన శరణ్య, బాలీవుడ్ నటి శ్రీద్ధ కపూర్, విశాఖలోని హోటల్‌లో జరిగిన మీడియా సమావేశంలో విలేకరులతో ముచ్చడించారు. ఈ సందర్భంగా హీరోయిన్ శరణ్య మాట్లాడుతూ భామాకాలాపం సీజన్ 1లాగే సీజన్ 2 కూడా ప్రేక్షకులను అలరిస్తుందని ప్రియమణికి నాకు మధ్యలో జరిగే కామెడీ సన్నివేశాలు ఆకట్టుకుంటాయని అన్నారు శ్రద్దకపూర్ మాట్లాడుతూ చిత్రంలో తన పాత్ర ప్రత్యేకంగా ఉంటుందని అన్నాఉ కుటుంబ సమేతంగా అందరూ చూడదగ్గ సినిమా అని అన్నారు. భామాకలాపం 2 చిత్రానికి అభిమన్యు దర్శకత్వం వహించారని బాపినీడు బీ, సుధీర్ ఈదర ఈచిత్రాన్ని నిర్మించారని తెలిపారు ప్రశాంత్ ఆర్ విహారి సంగీతం అందించిన ఈ చిత్రానికి దీపక్ యెరగెర సినిమాటోగ్రఫీ చేశారని తెలిపారు.

## 46వ వార్డు టీడీపీ, జనసేన నుంచి వైస్సార్సీపీలో చేరికలు

విశాఖపట్నం, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త

డిప్యూటీ మేయర్ పార్టీ మండల అధ్యక్షులు కటుమూరి సతీష్ సమక్షంలో ఆదివారం 46వ వార్డు కైలాసపురం ప్రాంతంకు చెందిన బొట్టా రాజు, వారి అనుచరులతో కలిసి 500మంది యువకులు, మహిళలు కైలాసపురం ప్రాంతంలో ఏర్పాటుచేసిన సభలో ఆదివారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో జాయిన్ అయిన వీరిని కె కె రాజు అభినందించారు. ఈసందర్భంగా కె కె రాజు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చేస్తున్న సంక్షేమం ,అభివృద్ధి చూసి వీరందరూ పార్టీలోకి రావడం జరిగిందన్నారు. వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ని స్ఫూర్తిగా తీసుకొని యువత ఇలా రాజకీయంలో ముందుకు రావడం చాలా సంతోషం అని అన్నారు. ఈకార్యక్రమంలో కోఆప్షన్ మెంబర్ సేనాపతి అప్పారావు, యంవి రమణ,కె చిన్న యన్ క్రిష్ణ, లావణ్య, యస్ రామారావు,కె ఈశ్వరరావు యన్ ఈశ్వరరావు,కె శ్రీను, దేవి తదితరులు పాల్గొన్నారు.

## ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంపై జీవీఎంసీ కమిషనర్ సమీక్ష

విశాఖపట్నం, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త

ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో ఎటువంటి లోటుపాట్లకు తావివ్వకూడదని జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ అధికారులను అదేశించారు. ఆదివారం ఆయన విశాఖపట్నం జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ మల్లికార్జున ఆదేశాల మేరకు జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని ఆయన చాంబర్లో జీవీఎంసీ అదనపు కమిషనర్ కె ఎస్ విశ్వనాధన్‌తో పాటు ఇతర ఉన్నతాధికారులతో వీడియో కాన్ఫరెన్స్, వర్చువల్ లలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ ఆడుదాం ఆంధ్ర ముగింపు కార్యక్రమంలో ఎటువంటి లోటుపాట్లకు తావివ్వరాదని ముఖ్యంగ ప్లే గ్రౌండ్లో పారిశుద్యం తాగునీరు విద్యుత్ మొదలైన మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. ముఖ్యంగా క్రీడాకారులకు ఎటువంటి ఇబ్బంది కలక్కుండా అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. ఈసమీక్ష సమావేశంలో జీవీఎంసీ అదనపు కమిషనర్ డాక్టర్ వై శ్రీనివాసరావు, ప్రధాని ఇంజనీరు రవి కృష్ణరాజు ఇతర ఉన్నతా అధికారులతో పాటు వర్చువల్ సమీక్షలో ప్రధాన వైద్యాధికారి డాక్టర్ నరేష్‌కుమార్ ,ప్రాజెక్ట్ డైరెక్టర్ యు సి డి పాపునాయుడు ఇతర ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి విద్య

7వ పేజీ తరువాయి..

ప్రభుత్వం రూపొందించిన అనేక సంక్షేమ పథకాల ఫలితంగా పేదరికం నుంచి లబ్ధిదారులు బయటపడ్డారన్నారు. అనేక సంక్షేమ పథకాల కింద రాష్ట్రంలో 2.55 లక్షల కోట్లు పంపిణీ చేశారన్నారు. ఎన్నికల్లో పోటీ చేసేందుకు గుంపులుగా మారడం పెద్ద విశేషం కాదని, ఒంటరిగా పోటీ దిగాలంటే ధైర్యం కావాలన్నారు. ప్రజలు అందించిన ధైర్యంతోనే సీఎం జగన్ ఎన్నికల్లో పొత్తులు లేకుండా ఒంటరిగా పోటీ చేస్తున్నారన్నారు. తోడేళ్ల గుంపుకు ఒంటరిగా ఎదిరించే సింహంలా జగన్ ఎన్నికలకు సిద్ధమయ్యారన్నారు. 124 సార్లు బటన్ నొక్కి సంక్షేమ రారాజు సీఎం జగన్‌ని ఆయన వ్యాఖ్యానించారు. జగన్ ప్రభుత్వం చేస్తున్న మంచి కొనసాగాలంటే అందుకు ప్రతిఫలంగా ప్రజలు కేవలం రెండు సార్లు బటన్ నొక్కితే చాలని, ఒకటి అసెంబ్లీ ఎన్నికల కోసం, మరోకటి పార్లమెంట్ ఎన్నికల కోసమని ఆయన అన్నారు.

## మూడవ రోజు రసవత్తరంగా....

7వ పేజీ తరువాయి..



ఇన్నింగ్స్‌లో శుభ్‌మన్ గిల్ 147 బంతుల్లో 11 ఫోర్లు, 2 సిక్స్‌లుతో 104 పరుగులు చేసారు. ఆల్‌రౌండర్ అక్షర్ పటేల్ 84 బంతుల్లో 6 ఫోర్లు చేసారు. విగతా బ్యాటర్లు పెద్ద సోర్లు చేయలేకపోయారు. ఇంగ్లాండ్ బౌలర్లలో పెద్ద స్కోర్లు చేయ్యా లేకపోయారు. క్రీజ్‌లో జాక్‌క్రాల్ 29 పరుగులు, రెహాన్ అహ్మద్ 9 పరుగులుతో నిలబడి ఉన్నారు. ఓపెనర్ బెన్ డకెట్ 28ను అశ్విన్‌ఔట్ చేశారు. ఇంగ్లాండ్ విజయానికి 332 పరుగులు అవసరం కాగా భారత్‌కు 9 వికెట్లు కావాల్సి వచ్చింది. అంతకు





ముందు భారత్ రెండో ఇన్నింగ్స్‌లో 255 పరుగులు చేసింది. ఓవర్ నైట్ 28 స్కోరుతో మూడో రోజు ఆటను ప్రారంభించిన భారత్‌కు ఆది లోనే ఎదురుదెబ్బ తగి లింది. యశస్వి(17), రోహిత్ (13) ఎక్కువ సమయం క్రీజ్‌లో నిలవలేకపోయారు. అయితే శుభ్ మన్ గిల్ (104) సెంచరీతో నిలదొక్కు కున్నారు. శ్రీయస్ 29 కుదురుకున్నట్లు కనిపిం చినా బెన్ స్టోక్స్ సూపర్ క్యాచ్‌తో పెవిలియన్‌కు చేరారు. రజత్ పటీదార్ (9), శ్రీకర్ భరత్ (6) నిరాశపరిచారు. అక్షర్ పటేల్ (45), అశ్విన్ (29) కీలక పరుగులు సాధించారు. బుమ్రా 26 బంతులు ఆడినా స్కోర్ మాత్రం చేయ్యా లేకపోనప్పటికీ క్రీజ్‌లోనే ఉండిపోయారు అశ్విన్‌కు అండగా నిలిచారు. మూడో రోజు ఆటలో 227 పరుగులు జోడించి పది వికెట్లను కోల్పియిన భారత్‌రెండో ఇన్నింగ్స్‌లో 255పరుగులకు ఆలౌటైంది. ఇంగ్లాండ్ బౌలర్లు టామ్ హార్ట్లీ(4), రెహాన్‌అహ్మద్(3) అండర్సన్ (2) బషీర్ ఒక వికెట్ తీశారు.

### స్కోరు వివరాలు...

తొలి ఇన్నింగ్స్ 396(10), రెండో ఇన్నంగ్స్‌లో 255(10) చేయ్యగా ఇంగ్లాండ్ తొలి ఇన్నింగ్స్ 253(10), రెండో ఇన్నింగ్స్‌లో 67(1) 14 ఓవర్లులో చేశారు.

## విశాఖపై విషం చిమ్మొద్దు

విశాఖపట్నం, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త ప్రతినిధి

గతంలో ఎన్నడూ లేని విధంగా మా ప్రభుత్వం హయాంలో పారిశ్రామికంగా ఎంతో ఎదిగామని, గత అయిదేళ్ల టీడీపీ హాయంలో కంటే చాలా బాగా చేశామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ చెప్పారు. ఆదివారం ఇక్కడ ప్రభుత్వ అతిథిగృహంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నాలుగేళ్ల 9 నెలల్లో జరిగిన అభివృద్ధి, పారిశ్రామిక రంగం పురోగతలిలో గతంలో ఎన్నడూ జరగలేదన్నారు. మా ప్రభుత్వ అధికారంలోకి వచ్చిన తర్వాత జరిగిన అభివృద్ధిపై ఎక్కడైనా చర్చకు సిద్ధంగా ఉన్నామని ప్రతిపక్షాలు ఆయన సవాల్ విసిరారు.చంద్రబాబు హయాంలో రాష్ట్రానికి దాదాపు 40వేల కోట్ల పెట్టుబడి వస్తే,ఈ ప్రభుత్వ హయాంలో ఏకంగా 90 వేల కోట్ల రూపాయలు పెట్టుబడులు వచ్చాయన్నారు. దాదాపు 1.20 లక్షల మందికి ఉపాధి లభించిందని ఆయన తెలిపారు. ఇక ఎంఎస్ఎంఈలు చంద్రబాబు హయాంలో ఎలాంటి పురోగతి లేదని, ఆసమయంలో 1.20 లక్షల ఎంఎస్ఎంఈలు మాత్రమే ఏర్పాటుయ్యాన్నారు. మా ప్రభుత్వంలో దాదాపు 3.5 లక్షల ఎంఎస్ఎంఈలు ఏర్పాటు అయ్యానన్నారు. వీటి వల్ల సుమారు 15 లక్షల మందికి ఉపాధి లభించిందని ఆయన తెలిపారు. కోవిడ్ కష్టకాలంలో కూడా ఎంఎస్ఎంఈలును ఆదుకున్నామని, వెయికోట్ల రూపాయలు ఇచ్చామన్నారు. రాజమండ్రి ప్రాంతంలో గ్రాసిమ్ కంపెనీ కాస్టిక్ సోడా యూనిట్, అచ్యుతాపురంలో అపోలో టైర్స్ ఏర్పాటు చేశామన్నారు. ఇంకా ఎకోహోమా ఏటీసీ టైర్స్ యూనిట్, ఎసీ యూనిట్లు ఏర్పాటు చేశామన్నారు. వేల ఎకరాలు భూమి పారిశ్రామిక వేత్తలకు అందుబాటులోకి తెచ్చామన్నారు. ప్రతిష్టాత్మకమైన బల్క్ డ్రగ్స్ పార్కును సాధించుకున్నామని, ఈ పార్కుకోసం 17 రాష్ట్రాలు పోటీ పడితే మూడు మాత్రేమ సాధించుకున్నా యని, దక్షిణాదిలో మన రాష్ట్రానికి మాత్రమే ఆ పార్క్ దక్కిందని ఆయన తెలిపారు. ఎన్టీపీసీ వంటి సంస్థల సహకారంతో గ్రీన్ హైడ్రోజన్ హబ్ వంటివి స్థాపించి దాదాపు లక్ష మందికి ఉపాధి కల్పించే దిశలో అడుగులు వేశామన్నారు. మూడేళ్లుగా ఈజ్‌ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో మొదటి స్థానంలో నిల్చా మన్నారు. గత ఏడాది నిర్వహించిన సదస్సుకు ప్రముఖ పారిశ్రామికవేత్తలు హాజరయా ్యనన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా మూల పేట, రామయ్యపేట పోర్టు, మచిలీపట్నం పోర్టుల నిర్మాణం శరవేగంగా జరుగుతోందన్నారు. రామయ్యపట్నం పోర్టు ప్రారంభానికి సిద్ధంగా ఉందని, భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం, విశాఖలో అదానీ డేటా సెంటర్, ఇన్ఫోసిస్‌ను ప్రారంభించామన్నారు. వీటివల్ల పెద్ద పెద్ద సంస్థలన్నీ ప్రభుత్వంతో మాట్లాడుతున్నాయని ఆయన చెప్పారు. ఈ అభివృద్ధిని పక్కను పెట్టి, లేనిపోనివి రాసి ప్రభుత్వంపై బురదచల్లుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. మీకు కావాల్సిన వ్యక్తిని సీఎం పదవిలో కూర్చోబెట్టడం కోసం రాష్ట్రంపై విషం చిమ్మొద్దని, రాష్ట్ర ప్రయోజనాలను ఫణంగా పెట్టవద్దని ఎల్ల మీడియాకు మరోసారి ఆయన హితవు పలికారు. వాస్తవాలకు దూరంగా వార్తలు రాస్తూ, ప్రజలను మభ్య పెట్టవద్దని ఆయన కోరారు. సీఎం జగన్‌ను ప్రజలంతా ఆదరిస్తున్నారన్నారు. అందుకే సీఎం సభలకు పెద్ద సంఖ్యలో హాజరవుతున్నారని ఆయన చెప్పారు. ఎల్లో మీడియా ప్రజల దృష్టి మళ్లించడానికి విశ్వ ప్రయత్నం చేస్తోందని ఆయన దుయ్యబట్టారు. పారిశ్రామిక రంగంపై లేనిపోనివి రాస్తున్నారన్నారు. తాము అధికారంలోకి వస్తే సీఎం జగన్ కంటే ఇంకా ఎక్కువ చేస్తామని విపక్షం చెబుతోందని, అంటే మా ప్రభుత్వం ఏమీ చేయలేదనీ చెప్పే ధైర్యం వారికి లేదన్నారు.వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో పార్టీకి సంబంధించి ఎలా సన్నద్ధంకావాలో పార్టీ కేడర్ ఎలా పనిచేయాలన్న దానిపై సీఎం జగన్ ఇటీవల సిద్ధం పేరుతో శంఖారావం పూరించారన్నారు. ఇటీవల భీమిలి, దెందులూరు సభలకు పెద్ద ఎత్తున ప్రజలు తరలి వచ్చారన్నారు. ప్రజలు సీఎం జగన్ ను మళ్లీ సీఎం కావాలని కోరుకుంటున్నారన్నారు. పథకాల కొనసాగింపు ఆయన వల్లే సాధ్యమని, అందుకే సభలకు విశేష స్పందన లభిస్తోందని ఆయన చెప్పారు. విశాఖలో రైల్వేజోన్ ఏర్పాటుకు కావాల్సిన భూమని ఎప్పుడో ఇచ్చామని మంత్రి తెలిపారు. కేంద్రానికి భూమి అప్పగించడంపై కలెక్టర్ అన్ని వివరాలు చెప్పారన్నారు. జనవరి మొదటి వారంలోనే కేంద్రానికి భూమి అందజేశామని ఆయన తెలిపారు. భూమి ఇవ్వలేదని, కేంద్రం చెబితే మేమేం చేస్తామని ఆయన ప్రశ్నించారు. రాష్ట్ర ప్రయోజ నాలు కోసమే కేంద్రంతో సయోధ్య కొనసాగిస్తున్నామన్నారు. చంద్రబాబు మాదిరిగా డబ్బులు ఇస్తూ అడ్డంగా దొరికిపోలేదని, రాత్రికి రాత్రి పారిపోయి రావడం వంటివి చేసే రకం కాదని మంత్రి గుడివాడ స్పష్టంచేశారు.

## నా తలరాత జగన్ రాస్తారు.. పార్టీ నిర్ణయానికి కట్టుబడి ఉంటా

అందరీ తలరాత భగవంతుడు రాస్తే, నా తలరాత జగన్‌రాస్తారని రాష్ట్ర మంత్రి అమర్‌నాథ్ వ్యాఖ్యానించారు. నా రాజకీయ జీవితంపై సీఎం జగన్ ఎలాంటి నిర్ణయం తీసుకున్నా, దాన్నీ ఆచరించడానికి సిద్ధంగా ఉన్నానని ఆయన ప్రకటించారు. నా రాజకీయ గురించి ముఖ్యంగా ఎల్లో మీడియా ఆందోళన పడాల్సిన అవసరంలేదన్నారు. మా కుటుంబం మూడు తరాలుగా రాజకీయాల్లో ఉందన్నారు 28 ఏళ్ల వయస్సులో ఎంపీగా పోటీ చేసి ఓడిపోతే జిల్లా పార్టీ అధ్యక్షుడిగా చేశారన్నారు. ఆ తర్వాత 33 ఏళ్లకే ఎమ్మెల్యేగా చేసి, 38 ఏళ్లకు మంత్రిని చేశారని ఆయన చెప్పారు. సీఎం జగన్ కోసం ఏ త్యాగానికైనా సిద్ధంగా ఉన్నానని ఆయన తెలిపారు. జగన్ తిరిగి సీఎం కావడం, రాష్ట్రానికి ఒక చారిత్రక అవసర మన్నారు. ఆయన మళ్లీ సీఎం అయితేనే, రాష్ట్రానికి, ప్రజలకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని, అందుకే జగన్ ఏ నిర్ణయం తీసుకున్నా తాను సిద్ధంగా ఉన్నానని ఆయన చెప్పారు.



శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి వారిని ఆదివారం ఇండియన్ క్రికెట్ ప్లేయర్ వాషింగ్‌టన్ సుందర్‌స్వామి వారిని దర్శించుకున్నారు. వీరికి ఆలయ పర్యవేక్షణ ఆదివారం పిల్ల శ్రీనివాస్ ఎస్ స్వాగతం పలికి ముందుగా కప్పస్తంభం ఆలింగనము చేసుకుని బేడ ప్రదక్షిణ స్వామివారి దర్శనము అనంతరం వేద పండితులచే వేద ఆశీర్వచనం ఇచ్చి ఆలయ పర్యవేక్షణ అధికారి పిల్లా శ్రీనివాస్ వారికి తీర్థప్రసాదములు అందజేశారు. -విశాఖపట్నం, ప్రభాతవార్త

## హంతకుడు ఎవరు...!

విశాఖ క్రైం – ప్రభాతవార్త

విశాఖ నగరంలో పెను సంచలనంగా మారిన తహశీల్దార్ రమణయ్య హత్య కేసులో పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. నిందితుడ్ని గుర్తించామని పోలీస్ కమిషనర్ రవిశంకర్ శనివారం మీడియా సమావేశంలో వెల్లడించిన సంగతి తెలిసిందే. అయితే ఇక్కడే ఇంకొక సందిగ్ధం నెలకొంది. ఎమ్మార్వో రమణయ్య సోదరుడు రాజేంద్ర చెప్పిన ప్రకారం పైనే పోలీసులు ఎక్కువగా అనుమానం వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తుంది. అలాగే ఎమ్మార్వో కార్యాలయంలో సీసీ టీవీ ఫుటేజ్‌లో మరో వ్యక్తి సుబ్రహ్మణ్యం గంగారాం ఎక్కువగా వచ్చి పోతూ ఉన్న సన్నివేశాలు రికార్డు అయ్యాయి. మాస్క్ ధరించి ఎమ్మార్వోను హత్య చేసిన నిందితుడు పోలికలతో దాదాపు ప్రసాద్ అలాగే సుబ్రహ్మణ్యం గంగారాం కూడా సరిపోయినట్టు తెలుస్తుంది. కానీ ఇద్దరిలో పోలీసులు ఒక్కరినే నేరస్తుడిగా నిర్ధారించాల్సి ఉంది. ప్రస్తుతం ఇద్దరు కూడా పరారీలో ఉన్నారు. ఏ ఒక్కరైనా పోలీసులకు దొరికితే గానీ ఈ ట్విస్ట్‌కు తెర పడేలా లేదని అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ఎమ్మార్వో రమణయ్య హత్యకు కన్వీనియన్స్ డీడ్ వ్యవహారమే కారణమని పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ ఐటీ హిల్స్ సమీపంలో ఉన్న జ్యూయల్ అపార్ట్‌మెంట్‌కు సంబంధించిన, ఫ్లాట్ వ్యవహారమే ఇందుకు కారణంగా తెలుస్తోంది.

### సుబ్రహ్మణ్యం గంగారాం చుట్టే అనుమానాలు...!

తహశీల్దార్ రమణయ్య హత్య కేసు మొత్తం సుబ్రహ్మణ్యం గంగారాం చుట్టే తిరుగుతుంది. ఇప్పటికే పోలీసులు ఆధారాల మూలంగా తహశీల్దార్ హత్యచేసింది. మురారి సుబ్రహ్మణ్య గంగారావేనని ప్రాథమికంగా నిర్ధారించారు. హత్య అనంతరం శనివారం మధ్యాహ్నం వరకు విశాఖలో పలు చోట్ల గడిపిన గంగారావు అనంతరం విమానంలో చెన్నై చెక్కేసినట్టు తేల్చారు. టాస్క్‌ఫోర్స్ ఆధ్వర్యంలో నిందితుడి ఆచూకీ కనుగొనేందుకు పోలీస్ సిబ్బంది తొలుత బెంగళూరు వెళ్లారు. అయితే నిందితుడు తరచూ సిమ్‌లు మారుస్తూ పోలీసుల్ని తప్పుదోవ పట్టించినట్లు తెలిసింది. మధ్యలో ఆయన భార్య కూడా నిందితుడికి కాల్ చేసినట్లు గుర్తించారు. చివరకు గంగారావుచెన్నై చేరుకున్నట్లు నిర్ధారించుకుని శనివారం రాత్రి పోలీసు బృందాలు అక్కడకు వెళ్లినట్లు సమాచారం. అదే విధంగా విజయవాడకు చెందిన గంగారావు రెండేళ్ల క్రితం విశాఖకు వచ్చి రియల్టర్‌గా స్థిరపడ్డారని తేలింది. ఆ ప్రాంతంలో నిర్మిస్తున్న అపార్ట్‌మెంట్ ఫ్లాట్ల విషయంలో కొన్నింటి పనుల్లో జాప్యం జరుగుతుండడంతో తహశీల్దార్ రమణయ్యను ఆశ్రయించారని చెబుతున్నారు. నిర్మాణాల విషయంలో తనకు భారీ నష్టం జరుగుతోందని చెబుతున్నా రమణయ్య సహకారం కొరవడిందని నిర్ణయించుకున్న గంగారావు శుక్ర వారం రాత్రి మట్టుబెట్టేందుకే తహశీల్దార్ ఇంటికి వెళ్లినట్లు చెబుతున్నారు. కిందకు వచ్చిన రమణయ్యతో కాసేపు కూల్‌గానే మాట్లాడిన గంగారావు వాగ్వాదం అనంతరం ఆరేడు సార్లు ఇనుపరాడ్డుతో రమణయ్య తలపై మోదాడని సీసీ టీవీ ఫుటేజీల ద్వారా పోలీసులు గుర్తించారు. తొలుత కారులో రమణయ్య ఇంటికి వచ్చిన గంగారావు దాడి అనంతరం ద్విచక్ర వాహనంపై వెళ్లిపోయినట్లు తెలుస్తోంది. జరిగిన సంఘటనను మీడియా ద్వారా తెలుసుకుంటూనే గంగారావు ఆ తర్వాత ఫ్లైట్‌పై చెన్నై చెక్కేశాడని చెబుతూన్నరు. ప్రధాన నిందితుడ్ని పట్టుకున్నాకే పూర్తి వివరాలు తెలుస్తాయని సిబ్బంది చెబుతున్నారు. వాస్తవానికి గంగారావు, తహశీల్దార్ మధ్య ఏడు నిమిషాల పాటు ఫోన్లో చర్చలు జరిగాయని అప్పుడు కూడా గంగారావు ఆయన్ను హెచ్చరించినట్లు తెలిసింది.

### భయం గుప్పెట్లో విశాఖ....

ఒకప్పుడు విశాఖ ప్రశాంత నగరం... కానీ ఇప్పుడు కల్లోల నగరంగా మారింది. బెదిరింపులు, కిడ్నాప్ లతో విశాఖవాసులు వణికిపోతున్నారు. తాజాగా జరిగిన తహశీల్దార్ రమణయ్య హత్య ఘటనతో విశాఖ గుప్పెట్లోకి వెళ్లిపోయింది. ప్రభుత్వ ఉద్యోగిని ఆయన ఇంటి వద్దే హతమార్చిన తీరు సర్వత్రా భయభ్రాంతులకు గురిచేసింది. భద్రతవిషయంలో జనం, వ్యాపారులు భయపడే పరిస్థితిని కల్పించింది.

## పెందుర్తిలో మళ్లా అదీప్‌కే గెలుపు పగ్గాలు!

7వ పేజీ తరువాయి..

అండగా నిలవడం, సంక్షేమ పథకాల అందజేత, మౌళిక సదుపాయాల కల్పనతో యువకుడైన అదీప్ రాజ్ ఉరకలెత్తుతూ ప్రత్యర్థుల గుండెల్లో గుబులు పుట్టిస్తున్నాడు. నియోజకవర్గ పరిదిలో బలమైన వర్గానికి చెందిన అదీప్‌రాజ్ అన్ని వర్గాలను ఆకట్టుకుంటూ పెందుర్తి నియోజకవర్గంలో తిరుగులేని నాయకుడిగా ఎదిగారు. ముఖ్యంగా క్షేత్రస్థాయిలో బలమైన కేడర్‌ను సంపాదించుకుని ప్రత్యర్థులకు సవాల్ విసురుతున్నాడు. ఒక ప్రాంతానికే పరిమితం కాకుండా నియోజకవర్గం నలుమూలలా కలియ తిరుగుతూ అందరికి అందుబాటులో వుంటున్న అదీప్‌రాజ్ రానున్న ఎన్నికలలో విజయఢంకా మోగిం చనున్నాడని విశ్వసనీయవర్గాల భోగట్టా. పెందుర్తి అర్బన్, రూరల్‌తో పాటు పరవాడ, సబ్బవరం, చినగంట్యాడ ప్రాంతాలలో బలమైన కేడర్‌తో పాటు ప్రతి కుటుంబానికి సుపరిచితుడిగా వుండడం అదీప్‌రాజుకు అదనపు బలం. ఇప్పటికే దాదాపుగా వైఎస్సార్సీపి టిక్కెట్టు ఖరారు కావడం, ఈ మేరకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి సూచన ప్రాయంగా హామీ ఇచ్చినట్టు సమాచారం.

### ఆది నుంచి జగన్ వెంటే...

వైఎస్సార్సీపి ప్రారంభం నుంచి కొనసాగుతూ వస్తున్న అదీప్‌రాజ్ అంతకు ముందు కూడా జగన్ ప్రత్యేక ఫాలోవర్‌గా గుర్తింపు వుండడం విశేషం. కాంగ్రెస్ హయాంలో జగన్మోహన్‌రెడ్డి పార్లమెంటు సభ్యునిగా కొనసాగుతున్న సమయంలో కూడా జగన్ యువసేన పేరిట పలు కార్యక్రమాలను అదీప్‌రాజ్ చేపట్టడం గమనార్హం. ఈ నేపథ్యంలో జగన్మోహన్‌రెడ్డికి అదీప్‌రాజ్‌పై ప్రత్యేక అనుబంధం వుంటుం దన్నది స్పష్టమవుతుంది. తనవారన్న వారికి ఎంత మేలు చేయడానికైనా వెనుకడుగు వేయడన్న గుర్తింపు వున్న జగన్మోహన్‌రెడ్డి ఆశీస్సులు అదీప్‌రాజ్‌కు తప్పకుండా వుంటాయన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

### పలు సర్వేలు అదీప్‌వైపే...

నియోజకవర్గ ఇంఛార్జిల గుర్తింపుకు వైకాపా ఎంత మేర సాధన చేసిందన్నది ప్రతి ఒక్కరికి తెలిసిందే. రాష్ట్ర వ్యాప్తంగా అనేక నియోజకవర్గాలలో సిట్టింగ్ ఎమ్మెల్యేలను కాదని వేరేవారిని ఇంఛార్జిలుగా నియ మించిన విషయం విధితమె. ఈ ప్రక్రియలో అనేక సర్వేలు చేపట్టిన వైకాపా అధిష్టానం పెందుర్తిలో కూడా ప్రత్యేక సర్వేలను చేపట్టింది. ఐప్యాక్ వంటి అనేక సర్వే జట్టులు అదీప్‌రాజ్ వైపే మొగ్గు చూపు తూ విజయావకాశాలు ఎక్కువున్నాయన్న నివేదికలిచ్చినట్టు సమాచారం. ఈ మేరకే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఇటీవల అదీప్‌రాజ్‌కు నియోజకవర్గ పరిదిలో ఎన్నికల వ్యూహాలను, పనులను చక్క బెట్టుకోవాల్సిందిగా సూచన ప్రాయంగా తెలిపారన్న వాదనలు వినవస్తున్నాయి.

### సర్పంచ్‌గా మంచి సంబంధాలు...

గతంలో సర్పంచ్‌గా సేవలందించిన అదీప్‌రాజ్ క్షేత్రస్థాయిలో ప్రతి ఒక్కరితో మంచి సంబంధాలు కొనసాగిస్తూ వస్తుండడం అదనపు బలంగా పరిగణించవచ్చు. అదీప్ తండ్రి అన్నెపురెడ్డి సత్యనారాయణ రియల్‌ఎస్టేట్, ఆక్వారంగాలలో రాణించి అనేక మంది పేదలు, మధ్యతరగతి వర్గాలకు అండగా నిలవడం ప్రతి ఒక్కరికి తెలిసిన విషయమే. అలాగే ఎవరికి హాని తలపెట్టే ఆలోచనే చేయని అదీప్‌రాజ్ వ్యక్తిగత విభేదాల జోలికి పోకపోవడం గమనార్హం. ప్రతి ఒక్కరికి అండగా నిలవడంతో పాటు వ్యక్తిగత విభేదాలను ప్రోత్సహించని అదీప్‌రాజ్‌పై నియోజకవర్గ పరిదిలో అనుకూలత అధికంగా వుందన్నది నిర్వివాదాంశం. చిన్న స్థాయి కార్యకర్తని కూడా అభిమానంగా ఆలింగనం చేసుకుంటూ పలకరించడం వంటి లక్షణాలు వున్న అదీప్‌రాజ్ పట్ల పార్టీ కేడర్‌లో ఎనలేని ఆప్యాయత వుండడం మరో అదనపు అంశం. స్వతహాగా క్రికెట్ ఆటగాడైన అదీప్‌రాజ్‌కు క్రీడాకారుల మద్ధతు కూడా విశేషంగా వుండడం గమనార్హం.

### పవన్ పోటీ చేసినా...

అదీప్‌రాజ్ స్పీడ్‌కు ప్రత్యర్థులు కూడా బెంబేలెత్తుతున్నట్టు వినికిడి. పెందుర్తి నుంచి పోటీ చేసేందుకు తెలుగుదేశం, జనసేన పార్టీల శ్రేణులు అంతగా ఆసక్తి చూపటం లేదన్న వాదనలు వినవస్తున్నాయి. ఒకవేళ జనసేన నుంచి ఆ పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్ పెందుర్తి నుంచి పోటీ చేసినా మరో మారు ఖచ్చితంగా భంగపడడం ఖాయమన్న ధీమాను వైకాపా వర్గీయులు వ్యక్తం చేస్తుండడం గమనార్హం. నిత్యం ప్రజలతో మమేకమవుతూ, వారి అవసరాలను తీరుస్తున్న అదీప్‌రాజ్‌కు గెలుపు లాంఛనమేనన్న వాదనలను వైకాపా శ్రేణులు వ్యక్తపరుస్తున్నాయి. ముఖ్యమంత్రి అందిస్తున్న సంక్షేమ పథ కాలు, ప్రజారంజక పరిపాలన, అభివృద్ధి, విప్లవాత్మక నిర్ణయాలతో పాటు అదీప్‌రాజ్ అందించిన సేవలు ఆయన భారీ విజయానికి మూలకారణమవుతాయన్న వాఖ్యానాలు వినవస్తున్నాయి.

## లిక్విడ్ గంజాయితో నలుగురు స్మగ్లర్లను అరెస్ట్.. కారు, జీపును సీజ్



పాడేరు, ఫిబ్రవరి4, ప్రభాతవార్త

జి.మాడుగుల మండల కేంద్రంలో పోలీసులు వాహ నాలను తనిఖీ చేస్తుండగా జీపుల స్టాండ్ వద్ద జీపులో ఉన్న స్పీకర్స్ బాక్సుల్లో లిక్విడ్ గంజాయి దొరికింది. దీంతో నలుగురిని అదుపులోకి తీసుకొని జి.మాడుగుల పోలీస్ స్టేషన్ తరలించి నలుగురిని విచారించగా పట్టుబడ్డ వారిలో ఇద్దరు కేరళ రాష్ట్రానికి చెందిన సినేష్, జోషేఫ్‌లు కాగా మరో ఇద్దరు అనకాపల్లి జిల్లాకు చెందిన సురేష్, వెంకటేష్‌లుగా గుర్తించినట్లు పోలీసులు పేర్కొన్నారు. నిందితులు నుండి 33 కేజీల లిక్విడ్ గంజాయి, రూ.12 వేల నగదు, మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకునీ కారు, జీపును సీజ్ చేశామని జి.మాడుగుల పోలీసులు తెలిపారు.

## ఫిబ్రవరి 17 నుంచి విండ్ బాల్ క్రికెట్ పోటీలు

గాజువాక, ఫిబ్రవరి 4,ప్రభాతవార్త



గాజువాక పాతకర్ణవానిపాలెం బీజేపి కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు కార్యాలయంలో గంగ వరం ఎలెవన్ యూత్ ఆద్వర్యంలో జిల్లా స్థాయి క్రికెట్ పోటీల గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగ నరసింగరావు మాట్లాడుతూ ఫిబ్రవరి నెల పదిహేడు పద్దెనిమిదిన రెండు రోజుల పాటు గంగవరం మీసేవ మైదానంలో శ్రీ మాధవ స్వామి పండుగ సందర్భంగా పోటీల్లో పన్నెండు టీంలు పాల్గొంటాయని చెప్పారు. గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతిగా ఇరవై వేల రూపాయల నగదు బహుమతి, రెండు మూడు స్థానాల్లో గెలుపొందిన వారికి పదిహేను వేలు పదివేలు, ఐదు వేలు నగదు బహుమతులు ట్రోఫీలను అందజేస్తామని అన్నారు. కార్యక్రమంలో సిహెచ్.రాజు, ధనరాజు, పోలరాజు, మసేను, కే.రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 6న ఉచిత వైద్య శిబిరం



బొబ్బిలి, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త

అభ్యుదయ పౌండేషన్, అభ్యుదయ విద్యా సంస్థల వారి ఆధ్వర్యంలో విశాఖపట్నం సాగర్ దుర్గా, సింహాద్రి హాస్పటల్ వారి సహకారంతో బొబ్బిలి పరిసర ప్రాంత ప్రజలకు ఉచిత వైద్య శిబిరం ఈ నెల 6తేదీన ఉచితంగా నిర్వహిస్తున్నట్లు అభ్యుదయ పౌండేషన్ పౌండర్, అభ్యుదయ ప్రిన్సిపాల్ డాక్టర్ చింత శారద తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ప్రతీ ఒక్కరూ వినియోగించుకోవాలని ఆమె కోరారు. మరిన్ని వివరాలకు 7702358809 నెంబర్‌కు సంప్రదించాలన్నారు.

## దారపర్తి, మూలబొడ్డవర గిరిజన ప్రాంతాలకు ఐటీడీఏ చేర్చాలి

శృంగవరపుకోట, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త



మండలంలోని పక్కా కొండ ప్రాంతంలో ఉన్న దారపర్తి గిరిజన ప్రాంతంతో పాటు మూలబొడ్డవర పంచాయతీలోని ఉన్న పలు గిరిజన ప్రాంతాలను పార్వతీపురం ఐటిడిఎలో చేర్చాలని ఆ ప్రాంతం గిరిజనుల చిరకాల వాంఛ డిమాండ్ కూడా. గత కొన్నేళ్లుగా దారపర్తి, మూలబొడ్డవర గిరిజన ప్రాంతాలను పార్వతీపురం ఐటిడిలో చేర్చాలని ఇటు ప్రజాప్రతినిధులకు సంబందత అధికారులకు వందలాది వినతి పత్రాలు అందించిన సంఘటనలు లేకపోలేదు. దారపర్తి, మూలబొడ్డవర గిరిజన ప్రాంతాలు మైదనా ప్రాంతం పరిధిలో ఉండటంతో ఆ ప్రాంతంలో ఉన్న గిరిజనులు పూర్తిగా అభివృద్ధికి దూరమయ్యారు. పాక్క రోడ్డు సౌకర్యాలు లేవు. తీవ్రమైన మంచినీటి సమస్య అత్యవసర సమయాల్లో వైద్య సేవలు అందకపోవడంతో మరణాలు చోటు చేసుకుంటున్నాయి. అత్యవసర సమయాల్లో వైద్యం కోసం డోలీ మోతలే దిక్కు అయినప్పటికీ ప్రాణాలు దక్కడం లేదు. ఇక ఆయా గిరిజన ప్రాంతాల్లో నుంచి బయట ప్రాంతాలకు వెళ్ళి చదువుకునే యువత కూడా ఎక్కువగానే ఉంది కానీ ఆయా గిరిజన ప్రాంతాలు ఐటిడిఎ పరిధిలో లేకపోవడంతో యువత ఉపాధి, ఉద్యోగవకాశాలు కోల్పోతున్నారు. ఇలా ఎక్కడికక్కడే అన్ని రకాలుగా గిరిజనులు సమస్యలు ఎదుర్కొంటూ జీవనం సాగిస్తున్నారు. ఎన్నికల సమయంలోనే నాయకులు గిరిజనులు గుర్తుకు వస్తుంటారు. హామీలు ఇస్తుంటారు వెళిపోతుంటారు. గెలిచిన తరువాత ఆ వంక చూసే ప్రసక్తే ఉండదు. ఇది గిరిజనుల ఆవేదన ఇకనైనా దారపర్తి, మూలబొడ్డవర గిరిజన ప్రాంతాలకు పార్వతీపురం ఐటిడిఎలో చేర్చాలని అందుకు ప్రజాప్రతినిధులు, సంబందిత అధికారులు చర్యలు తీసుకోవాలని గిరిజనులు కోరుతున్నారు.

## కాంగ్రెస్ పార్టీ టిక్కెట్ ఇస్తే పోటీకి సిద్ధం : జ్ఞాన ప్రసాద్



సాలూరు, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త

రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నానని అదిష్టానం మేరకు తనకు టిక్కెట్ ఇస్తే గెలిచే సత్తా ఉందని కా ంగ్రెస్ నాయకులు ముప్వల జా ్ఞన ప్రసాద్ స్పష్టం చేశారు. ఆదివారం ఉదయం స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ మక్కవ మండలం నగులు గ్రామానికి చెందిన ముప్వల జ్ఞానప్రకాశం ఉపాధ్యాయులుగా విధులు నిర్వమించి ఈ మధ్యనే రిటైరయ్యాయనని, గత ఎన్నికలలో కూడా కాంగ్రెస్ అభ్యర్థిగా టిక్కెట్ ఆశించిన వ్యక్తినని కానీ పార్టీ టిక్కెట్ ఇవ్వకపోవడంతో పార్టీలో ఉంటూ ఎన్నో సేవలు అందించాలని తెలిపారు. ఇప్పుడు రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా టిక్కెట్టు కోసం దరఖాస్తు చేశానని, కాంగ్రెస్ పార్టీ టిక్కెట్ ఇస్తే పోటీకీ సిద్ధంగా ఉన్నానన్నారు. సీనియర్ నేత రఘువీరారెడ్డిని కలిశానని తెలిపారు.

## ప్రజలే మాకు స్టార్ కాంపేయినర్లు

### ఆసరా సభలో ఎమ్మెల్యే బొత్స

బొండపల్లి, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త



ప్రజలే తమ పార్టీకి స్టార్ కేంపయినర్లని గజపతినగరం ఎమ్మెల్యే బొత్స అప్పలేనర్స య్య అన్నారు. మండలంలో ఆదివారం ఆసరా కార్యక్మమం జరగింది. ఈ సందర్భంఠ ఎమ్మెల్యే అప్పలనర్సయ్య మాట్లాడుతూ ప్రజలు ఇచ్చిన అవకాశంతో నిరంతరం అభివృద్ధికి పాటుపడ్డామన్నారు. నిరంతరం అభివృద్ధికి కృషి చేస్తున్న తమ ప్రభుత్వానికి ప్రజలు ఆశీర్వదించాలన్నారు. ప్రజల దీవెనలతో మరింత అభివృద్ధికి కృషి చస్తామన్నారు. గత ఎన్నికలలో ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేశామని రానున్న ఎన్నికలలో తమ ప్రభుత్వం గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తామన్నారు. విద్యాభివృద్ధికి తమ ప్రభుత్వం కోట్లాదిర ఊపాయలు ఖర్చు చేసిందని వాటి ఫలాలు రాబోయే తరాలకు అందుతున్నాయన్నారు. రాష్టాభివృద్ధికి ముఖ్యమంత్రి జగన్ నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. ప్రతిపక్షాలు కల్లబొల్లి మాటలకు మోస పోవద్దని ఆయన హితవు పలికారు. ఎమ్మెల్సీ సురేష్‌బాబు మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమం కొనసాగాలంటే మళ్ళీ జగన్‌ను ముఖ్యమంత్రిని చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ ముత్యాలనాయుడు, ఎంపిపి చెల్లంనాయుడు, జడ్పీటీసీ రాపాక సూర్యప్రకాశరావు, తాళ్ళపూడి కృష్ణ, పలు గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

## తహశీల్దార్ హత్యపై రెవెన్యూ ఉద్యోగుల నిరసన



రామభద్రపురం, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త

విజయనగరం జిల్లా బొండపల్లి తహశీల్దార్ సనపల రమణయ్యను కొందరు దుండుగులు హత్య చేయడంపై స్థానిక రెవెన్యూ ఉద్యోగులు నల్లబ్యాడ్జిలను ధరించి తమ నిరసన తెలియజేశారు. స్థానిక తహశీల్దార్ ఆకుల సులోచనరాణి మాట్లాడుతూ కొందరు భూకబ్బాదారులు ఆయనను హత్య చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తూ ఆయన కుటుంబ సభ్యులకు తమ ప్రగాడ సానుభూతి తెలిపారు. ఇటువంటి సంఘటనల వల్ల ఉద్యోగుల్లో అభద్రతా బావం ఏర్పడుతుందని, తమ ప్రాణాలకు రక్షణ కరువైందనే ఆలోచనతో కార్యకలాలు సక్రమంగా నిర్వహించలేరని, ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా నిందితులను కఠినంగా శిక్షించాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కేంద్ర ఉప తహశీల్దార్ సుసుబ్బారావు, రెవెన్యూ అదికారులు, విఆర్ఓలు, విఆర్ఎలు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాల లబ్దిదారుల కమిటీ సభ్యునిగా డాక్టర్ హేమనాయక్

పార్వతీపురం, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త



ప్రముఖ సామాజికవేత్త, వైద్యుడు, భారతీయ జనతాపార్టీ సభ్యుడైన డాక్టర్ హేమ నాయక్‌ను కేంద్ర ప్రభుత్వ పథఖాల అరుకు పార్లమెంటరీ లబ్దిదారుల కమిటీ సభ్యునిగా నియమిస్తున్నట్లు బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి ప్రకటించారు. ఆయన ఆదివారం పార్వఈపురం విచే ్చసిన సందర్భంగా విలేకర్లతో మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల్లో తాను చేస్తున్న సేవలను, గిరిజన పట్ల తనకున్న అంకిత భావాన్ని గుర్తించి బిజెపి నాయకులుతనకు ఇచ్చిన ఈ గురతర బాద్యతను సమర్థవంతంగా నిర్వహిస్తానని అన్నారు. నరేంద్ర మోడీ నాయకత్వంలో భారతదేశం ఎంతో అభివృద్ధి చెందిందని కానీ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న తప్పుల వలన ఆంద్రప్రదేశ్ ఇంకా కొన్ని ప్రాంతాలు అభివృద్ధి నోచుకోకుండా ఉన్నాయన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రజలకు ఎన్నో పథఖాలను అమలు చేస్తున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం తమ నాయకులు ఫొటోలే వేసుకుని, తమ పార్టీ ముద్రలు వేసుకుని సొంత డబ్బా కొట్టుకుంటుందని ఆరోపించారు. ఈ సందర్భంగా మన్యం జిల్లా అధ్యక్షుడు ద్వారపురెడ్డి శ్రీనివాస్‌కి ప్రత్యేక ధన్యవాదాలు తెలుసుకుంటన్నామన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి కార్యకర్తలు తదతరులు పాల్గొన్నారు.

## ప్రజ్ఞా వికాస పరీక్షకు విద్యార్థుల నుంచి విశేష స్పందన



కొత్తవలస, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త

మండల కమిటీ ఆధ్వర్యంలో కొత్తవలస మండల కేంద్రంలో ఉన్న వాగ్దేవి డిగ్రీ కళాశాలలో పదోతరగతి విద్యార్థులకు ప్రజ్ఞా వికాస పరీక్ష నిర్వహించడం జరిగింది. ఈ పరీక్షను వాగ్దేవి విద్యాసంస్థల కరస్పాండెంట్ మహేష్, ప్రిన్సిపల్ కుమార్, ఎస్.ఎఫ్.ఐ నాయకులు నాయుడు, గనేష్‌లు పరీక్షా పత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర ్భంగా మహేష్ మాట్లాడుతూ చదువుతున్న విద్యార్థుల సమస్యలపై పోరాటం చేయడంలో భాగంగా బాగా చదువుకునేందుకు ప్రోత్సహించేందుకు ప్రజ్ఞా వికాస పరీక్షను నిర్వహించడం అభినందనీయమన్నారు. సుమారు ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల నుంచి విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ కమిటీ సభ్యుడు గణేష్, మండల కార్యదర్శి చైతన్య, నాయుడు, తేజ, తదితరులు పాల్గొన్నారు.

## శతశాతం ఉత్తీర్ణత వచ్చేయందుకు కృషిచేయండి



### డిబిసిడబ్ల్యూఓ సందీప్‌కుమార్

బొబ్బిలి:ఫిబ్రవరి4ప్రభాతవార్త

బిసి వసతిగృహాలలో ఉన్న 10వతరగతి విద్యార్దులు శతశాతం సాదనేలక్ష్యంగా వసతి గృహ వార్డన్‌లు పనిచేయాలని జిల్లా డిబిసి డబ్ల్యూఓ సందీప్‌కుమార్ నిర్దేశించారు. ఆదివారం స్థానిక బిసి ఎస్సీ హాస్టల్‌లో డివిజనల్ స్థాయి 10వతరగతి విద్యార్దులకు పరీక్షలపై నిష్ణాత్యులచే అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంకు ముఖ్యఅతిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ కలవరాయి, పిరిడి బొబ్బిలి,ఎవిపురం.సంతకవిటి ఎంఎస్ ఆర్‌పురం సిరిపురం తదితర హాస్టలనుకు 10వ తరగతిపై అవగాహన కల్పించారు.160మంది విద్యార్దులకు ఒక్క రోజు ఆవగాహన కల్పించారు. నదునేడు ఫదకం ప్రతిపాదనలు పెట్టిన మంజూరి కాలేదని అన్నారుగ్రోత్ సెంటర్లలో ఉన్న హిరా కంపెనీ ద్వారా బోరు, ప్రహరీగోడ, స్నానపుగదలు, మరుగుదొడ్లు నిర్మాణం చేపడతున్నారని అన్నారు.ఈకార్యక్రమంలో ఎశ్యామలకుమారి,కలవరాయి హాస్టల్ వార్డన్ డి శ్రీనివాసరెడ్డి, ఎన్ సరస్వతి బొబ్బిలి ,ఎన్.దాసుబొబ్బిలి, సూర్యం, సత్తిబాబు,పావని, లక్ష్మణ, పాల్గొన్నారు.

## ఘనంగా ముగిసిన వ్యాకుల మాత యాత్ర

కొత్తవలస, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త



మండలంలోని కొండదాబా వద్ద గల వ్యాకులమాత యాత్ర ఆదివారంతో ఘనంగా ముగిసింది. ఈ పుణ్యక్షేత్రాన్ని 1817లో ఏర్పాటు చేసినట్టు చరిత్ర చెబుతోంది. ఈ యాత్రకు విశాఖపట్నం జిల్లా జ్ఞానపురం నుంచి అధిక సంఖ్యలో క్రైస్తవ భక్తులు పాదయాత్ర ద్వారా చేరకుని ప్రత్యేక ప్రార్థనలతో ఈ పుణ్యక్షేత్రంలో ముందు నుంచి నవదీన ప్రార్థనలు నిర్వహిస్తు ప్రతి రోజు సాయంత్రం జపమా, దివ్య బలిపూ, నవదీన ప్రార్థనలు నిర్వహించారు. ఈ యాత్రకు మూడు జిల్లాలతో పాటు వివిధ రాష్ట్రాల నుంచి లక్షల్లో భక్తులు హాజరైనట్లు విచారణ కర్త రాజు తెలిపారు. ఈ సందర్భంగా బారీ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు సిఐ చంద్రశేఖర్ తెలిపారు.

## చలో డిల్లీ కార్యక్రమానికి తరలి రావాలి



గరివిడి, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త

ఈ నెల 13న ఈపిఎఫ్ పింఛణ్ పెంపుదల కోరుతూ చేపట్టిన చలో డిల్లీ నిరసన కార్యక్రమానికి పింఛన్ దారులు తరలి రావాలని ఈపిఎఫ్ 95 యూజీటిషన్ కమిటీ (విశాఖపట్నం) కార్యదర్శి మంజు అప్పారావు కోరారు. ఆదివారం గరివిడిలో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్ కనీస పెన్షన్ 7500 ఇవ్వాలని, డిఎ ఇవ్వాలని, పెన్షన్లు లబ్దిదారులకు ఉచిత వైద్యం అందివ్వాలని కోరుతూ పింఛను లబ్దిదారులు ఉద్యమానికి ఉపక్రమించారు. ఈ నేపథ్యంలో ఆదివారం జరిగిన సమావేశంలో భవిష్యనిధి సంఘ ప్రతినిధులు అంబళ్ళ గౌరినాయుడు, కొణిశి కృష్ణంనాయుడు, జి.విశ్వనాథరాజు, షేక్ సలీం, పింఛన్‌దారులు హాజరైన ఊరిపి పోయాలన్నారు. కాగా రిటైర్డ్ ఉద్యోగుల పెన్షనర్ల సంఘం అధ్యక్షుడు యజ్జిపురపు సత్యం, ప్రతినిధులు, వివి.ఎస్.ఎస్. గుప్తా, రమణమూర్తి తదితరులు ఉద్యమానికి సంఘీభావం తెలిపారు.

## వాటర్ ట్యాంకుని ప్రారంభించిన మాజీ ఎంపిపి బలరాం

గరివిడి, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త



మండలంలోని కె.పాలవలస గ్రామానికి చెందిన దేశం నాయకులు ముల్లు లక్ష్మునాయుడు తన తండ్రి మల్లు మారప్పన్న జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన ఉచిత వాటర్ ట్యాంకుని మండల దేశం నాయకులతో కలిసి గరివిడి మాజీ ఎంపిపి పైల బలరాం ఆదివారం కుమరాం పాలవలసలో ప్రారంభించారు. ప్రజల అవసరాలు తీర్చేందుకు ట్యాంకు ఏర్పాటు చేయడం పట్ల లక్ష్మంనాయుడుని బలరాం ఇతర దేశీయులు అభినందించారు. కార్యక్రమంలో గరివిడి మండల టీడీపీ అధ్యక్షుడు సారిపాక సురేష్, దేశం నాయకులు ముల్లు రమణ, ఈశ్వరమ్మ, గదుల అప్పలస్వామి, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే కూలీల కష్ట సుఖాలను పంచుకుంటున్న చిన్నశ్రీను సోల్జర్స్



విజయనగరం అర్బన్, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త

విజయనగరం ఈస్టుకోస్టు రైల్వేస్టేషన్ ఆవరణలో పని చేస్తున్న రైల్వే కూలీల కష్ట షుకాలను అడిగి తెలుసుకున్న జిల్లాపరిషత్ చైర్మన్ వైఎస్సార్‌సిపి రీజనల్ డిప్యూటీ కోఆర్డినేటర్ మజ్జి శ్రీనివాసరావు (చిన్నశ్రీను) కుమార్తె, చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు సిరి సహస్ర ఈ సందర్భంగా స్థానిక రైలు ప్రయాణీకులకు ప్రతీ రోజు సేవలందిస్తూ వాళ్ళ కూలి పని వలన పడుతున్న కష్టపై అప్యాయంగా అడిగి తెలుసుకున్నారు. వారితో పాటు టిఫిన్ చేస్తూ మాట్లాడారు. మీ సమస్యలను స్థానిక జిల్లాపరిషత్ చైర్మన్ చినన శ్రీను దృష్టికి తీసుకెళ్తానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చిన్న శ్రీను సోల్జర్ ఉప అధ్యక్షులు తోట వాసు, సెక్రటరీ జాకీర్ హుస్సేన్, శ్రీనివాస్, శివ, జగదీష్, అబిరామ్, సాయి, తదితర సభ్యులు పాల్గొన్నారు.

## వైద్య విజ్ఞాన అవగాహన సదస్సు

విజయనగరం అర్బన్, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త



స్థానిక పూల్‌బాగ్‌లో ఉత్తరాంధ్ర సామాజిక గ్రామీణ వైద్యులకు అధ్యక్షులు చిరంజీవి ఆధ్వర్యంలో వైద్య విజ్ఞాన అవగాహన సదస్సు నిర్వహించారు. సదస్సుకు ముఖ్య అతిధులు ప్లాస్టిక్ సర్జన డాక్టర్ సుష్మా మటూర్ మాట్లాడుతూ శరీరంలో ఏదైనా కణజాలం తెగినప్పుడు లేదా కాలినప్పుడు తిరిగి యదావిధంగా పని చేసి శస్త్రచికిత్స ద్వారా సరిచేయడమే ప్లాస్టిక్ సర్జరీ విధానం అన్నారు. కాలిన గాయాలను వెంటనే చల్లని నీటితో శుభ్రం చేయాలని కాలిన గాయాలకు డ్రసి ్సంగ్ చాలా అవసరమన్నారు. డ్రెసింగ్ ద్వారా మంచి ఫలితాలను సాదించవచ్చునని తెలిపార. ఈ కార్యక్రమంలో డాక్టర్ దినేష్‌కుమార్ మటూరి ఉత్తరాంధ్ర సామాజిక గ్రామీణ వైభోగం సంఘం నాయకులు మమ్ముల తిరుపతి, సిటీ ఇన్‌చార్జి గుప్త నెల్లిమర్ల ఇన్‌చాఇర్జ గడిజా వెంకటరమణ, 50 మంది పైగా గ్రామీణ వైద్యులు పాల్గొన్నారు.

## విధ్యార్దులకు ఆర్దిక సాయం



విజయనగరం అర్బన్, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త

తమన్నా పౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఉడా కాలనీ నందు శారద బ్లైండ్ వెల్ఫేర్ అసోసియేషన్ విద్యార్థులు ఇద్దరకు పోస్టు గ్రాడ్యుయేషన్ కళాశాల ఫీజు 34,400 అందించడమైంది. పౌండేషన్ సభ్యులు ఎయిర్ వెటరన్ కె.తిరుమలరావు, ఎయిర్ వెటరన్ గూడ వెంకట రవిల సౌజన్యంతో ఫీజు ఏర్పాటు చేయడమైంది. ముఖ్య అతిథిగా జిల్లా సైనిక సంక్షేమ అధికారి మజ్జి కృష్ణారావు, విశిష్ట అతిధి టి. రామారావు చేతుల మీదుగా అందించడమైంది. ముఖ్య అతిథిగా మాట్లాడుతూ పౌండేషన్ వారు అన్ని రంగాల వారికి సహాయ సహకారాలందిస్తున్నందుకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నవజీవన్ ట్రస్టు రాష్ట్ర మేనేజర్ ఎస్.వి.రమణ, జిల్లా మేనేజర్ శ్రీనివాసరావు, వెల్ఫేర్ అసోసియేషన్ ప్రబంధకులు ప్రదీప్, వెంకటేష్ పాల్గొన్నారు.

## మిమ్స్ యాజమాన్యం వాస్తవాలను తెలపాలి

నెల్లిమర్ల, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త

మిమ్స్ యాజమాన్యం ప్రజలకు వాస్తవాలను తెలపాలని పలువురు ఉద్యోగులు సూచించారు.మిమ్స్ ఉద్యోగుల ప్రతినిధులు మిరప నారాయణరావు,విసినిగిరి ఆదినారాయణ, కర్రోతు కామునాయుడు తదితరులు ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. యాజమాన్యం చేసిన ప్రకటనలో ఎలాంటి వాస్తవం లేదని వారు తెలిపారు. 2020 మార్చిలో వేతన ఒప్పందం కోసం సమ్మెలో ఉండగా, కోవిడ్ కారణంగా తాత్కాలికంగా విరమించుకున్నామని తెలిపారు. 2020 నుంచి 2023 వరకు యాజమాన్యం తమకు ఏడు డిఎలను చెల్లించాల్సి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ, కొమ్మూరి మధు, మూర్తి , ఆదినారాయణ, రాంబాబు, శంకర్ ,శ్రీను, రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# పార్వతీపురం మన్యం విజయనగరం వార్త

25 Glorious years

## ఆసరా నాలుగో విడతలో ఎమ్మెల్యే కడుబండి

కొత్తవలస, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త



స్థానిక హై స్కూల్ గ్రౌండ్ ప్రాంగణంలో నిర్వహించిన వైఎస్సార్ ఆసరా సంబరాలలో ఎమ్మెల్యే కడబండి శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి అక్కా చెల్లమ్మల కోసం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వైఎస్సార్ ఆసరా నాల్గవ విడత నిధులు విడుదల చేయడం జరిగిందన్నారు. కొత్తవలస మండలంలో గల మొత్తం 1295 స్వయం సహాయ సంఘాలకు సుమారు 8 కోట్ల 82 లక్షల రూపాయలను మీ ఖాతాలలో జమచేయడం జరిగిందన్నారు. కరోనా వంటి మహమ్మారి వల్ల రెండు సంత్సరాలు పాటు ఆంద్రప్రదేశ్ రాష్ట్రం ఆర్థిక పరిస్థితి అల్లకల్లోలంగా ఉన్నా కూడా ఇచ్చిన మాట ప్రకారం జగన్మోహన్‌రెడ్డి ప్రతి యేడాది కూడా చెప్పిన సమయానికి మీ ఖాతాలలో క్రమం తప్పకుండా జమ చేయడం జరగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డిసీసీబీ చైర్మన్ వేచలపు చినరామునాయుడు, మూకల కస్తూరి, జడ్పీటీసీ నెక్కల శ్రీదేవి, ఎంపిపి నీలంశెట్టి గోపమ్మ, మండల పార్టీ అధ్యక్షుడు, పిఏసిఎస్ అధ్యక్షుడు గొరపల్లి శివ, జెసీఎస్ మండల ఇన్‌చార్జి బొంతల వెంకటరావు పాల్గొన్నారు.

## మీ ఇంటికి మీ పోలీస్ : సిఐ జీడిబాబు

సాలూరు, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త



జిల్లా ఎస్పీ విక్రాంత్‌కుమార్ ఆదేశాల మేరకు సాలూరు పట్టణంలో నాటుసారా, డ్రగ్స్ మాఫియాని సమూలంగా నిర్మూలన చేస్తే నేరాలు జరిగే అవకాశం ఉందని అదే పనిలో సిఐ జీడిబాబుఅనే నేను కారు మీద కాకుండా ద్విచక్ర వాహనంపై అలాగే సైకిల్‌పై పట్టణంలో ఉన్న సారా, గంజాయి, డ్రగ్స్ వంటి విక్రయాలు జరిగే ప్రాంతాలకు వెళ్ళి చట్టపరమైన చర్యలు కాకుండా అవగాహన కార్యరకమాలు నిర్వహిస్తున్నామని తెలిపార. ఆదివారం ఉదయం టౌన్‌స్టేషన్లో ఆయన చాంబర్లో విలేకర్లతో మాట్లాడుతూ మద్యం, గంజాయి అలాగే డ్రగ్స్ తీసుకుంటున్న యువత రోజురోజుకు పెరుగుతున్నారన్నారుఏ. మత్తపదార్తాలు తీసుకున్న రువాత నేరాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉంటుందని వారికి అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమన్నారు. యువత నేరం చేసిన తరువాత వారిని శిక్షించడం కాకుండా ఆ నేరం ఎందుకు చేస్తున్నారు మూలాలను వెతికి మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా ఉన్నఆధికారులు ముఖ్య ఉద్దేశ్యమని స్పష్టం చేశారు.

## అభివృద్ధిని చూసి ఓటేయండి : డిప్యూటీ సీఎం రాజన్నదొర

పాచిపెంట, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త




సాలూరు నియోజకవర్గం పరిధిలో పాచిపెంట, సాలూరు, మెంటాడ, మక్కువ, సాలూరు మున్సిపాలిటీ పరిధిలో నా హయాంలోనే అభివృద్ధి జరిగింది తప్ప తెలుగుదేశంపార్టీ అధికారంలో, ఆర్.పి భంజదేవ్ ఎమ్మెల్యేగా మూడు పర్యాయాలు గెలిచినప్పటికీ అదేవిధంగా గుమ్మడి సంధ్యారాణి ఎమ్మెల్సీగా ఆరు సంవత్సరాలు ఉన్నప్పటికీ ఏ విధమైన అభివృద్ధి జరగలేదని డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొర అనానర. మండలంలో ఆదివారం పద్మాపురం పంచాయతీ రొడ్డవలస నుంచి సాలూరు మండలం కరడవలస తారు రోడ్డులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం హయాంలో తమ ప్రాంతం ఏ విధంగా అభివృద్ధి చేయలేదని వారికి ఎన్నికల సమయం వచ్చేసరికి దేశం పార్టీ నాయకులు లేనిపోని కబుర్లు చెప్పి ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ తమకు ఓట్లు వేయాలని గ్రామాల్లోకి వచ్చి ఓటర్లను ప్రోలోబిస్తారని ఆయన అన్నారు. ఇటీవల రహదారులు బ్రిడ్జిలు 13 నిర్మాణాలు పూర్తయి ప్రారంభించానని ఆయన అన్నారు. అలాగే మరో మూడు రహదారులు మరో వారం రోజుల్లో ప్రారంభిస్తానని తెలిపారు. మీ గ్రామాలకు రహదారి సౌకర్యాలు ఏర్పాటు చేస్తేనే గ్రామాల అభివృద్ధి చెందుతాయి ఒక దృడ సంకల్పంతో వైఎస్సార్ ప్రభుత్వం వచ్చిందా తదుపరి మండపంలో గిరిజన ప్రాంతాల్లో రహదారి సౌకర్యానికి కోట్లాది రూపాయలు వ్యయంతో నిర్మాణాలు చేపట్టడం జరిగిందన్నారు. అభవృద్ధిని గమనించి ప్రతీ ఒక్కరూ వైఎస్సార్ పార్టీకి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అటు సీఎంను రాజన్నదొర ఆదరించి మీ ఆశీర్వాదాలు కావాలని గిరిజనులను డిప్యూటీ సీఎం ప్రదాయపడ్డారు. ఈయన వెంట జడ్పీటీసీ వైస్ చైర్మన్ కె.సింహాచలం, ఎంపిపి ప్రమీల, మండల వైఎస్సార్ పార్టీ అధ్యఓఉడు ముత్యాలనాయుడు, మండల పరిషత్ వైస్ ఎంపిపిలు రవీంద్ర, నారాయణమ్మ, జిల్లా వైఎస్సార్ పార్టీ నాయకులు టి.బాబ్జి, దండి శ్రీను, పాచిపెంట ఎంపిటిసి సభ్యుడు తండ్రి ఏడుకొండలు, సాలూరు మండల వైఎస్సార్ పార్టీ నాయకులు స్థానిక సర్పంచ్‌లు పాల్గొన్నారు.

## పాఠశాలలను వైసిపి కార్యాలయాలుగా మార్చుకుంటున్నారు : సంధ్యారాణి



మక్కువ, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త

మండలంలోని జరిగిన ఆసరా సభలో మహిళలకు పెద్దపీట వేసిందని చెప్పుకునే స్థానిక శాసనసభ్యులు 124 సార్లు బటన్ నొక్కానని సీఎం గొప్ప చెప్పుకుంటున్నారని గుమ్మడి సంధ్యారాణి విమర్శించారు. శనివారం మండలంలోని విలేకర్లతో మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి ప్రజలను మళ్ళీ నాశనం చేయడానికి సిద్ధమనే సభలో నేను సిద్ధం అంటున్నారన్నారు. కానీ మరోక్కసారి మోసపోవడానికి ప్రజలు ఎవరూ సిద్ధంగా లేరన్నారు. బయటకు సిద్ధం అంటూ లోపల సందిగ్ధంలో పడిపోయాడు జగన్ అని ఎంపి ఎమ్మెల్యేలు పార్టీ వదిలి వెళిపోతుంటే జగన్మోహన్‌రెడ్డికి మతి పోతుందన్నారు. జగన్మోహన్‌రెడ్డి సభ కోసం ఇంటర్మీడియట్ పరీక్షలు వాయిదా వేస్తే మక్కువలో సభ పెట్టడానికి స్కూళ్ల పిల్లల్ని 11 గంటలకు ఇంటికి పంపించి, శెలవు ఇప్పింఇ రాజన్నదొర సభ పెట్టారు. పాఠశాలను మీ వైసిపి కార్యాలయాలులగా ఉపయోగించుకోవాలని చూసుతన్నారన్నారు. అక్కడ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చేస్తున్నారు, ఇక్కడ ఉప ముఖ్యమంత్రి రాజన్నదొర పాఠశాల తెరవనివ్వకుండా పాఠశాల ప్రదేశంలోనే మీటింగ్‌లు ఏర్పాటు చేసుకుంటున్నారన్నారు. వీళా బావి భారత పౌరులను తయారు చేసిది అని ఆమె విమర్శించారు.

## మాజీ ఎంపిటిసి లక్ష్మునాయుడు మృతి పట్ల ఎంఎల్‌సి సంతాపం

నెల్లిమర్ల,ఫిబ్రవరి 4 ప్రభాతవార్త



:మండలంలోని జగ్గరాజుపేటకు చెందిన వైసిపి నాయకుడు,మాజీ ఎంపిటీసీ, రిటైర్డు ఉపాధ్యాయుడు కళ్యాణపు లక్ష్మునాయుడు మృతి పట్ల ఎంఎల్‌సి డాక్టర్ పివివి సూర్యనారాయణరాజు (సురేష్‌బాబు) విచారం వ్యక్తం చేశారు. లక్ష్మునాయుడు అనారోగ్యం, వృద్దాప్య సమస్యలతో రెండు రోజుల క్రితం మరణించారు. విషయం తెలుసుకున్న ఎంఎల్‌సి డాక్టర్ సురేష్‌బాబు ఆదివారం ఆయన స్వగృహానికి వెళ్లి కుటుంబీకులను కలుసుకున్నారు. మాస్టారి మరణం పట్ల సంతాపం వ్యక్తం చేశారు. మాస్టారి కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని,కుటుంబీకులు మనో ధైర్యంతో ఉండాలని డాక్టర్ సురేష్‌బాబు అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాంబార్కి రామారావు, పార్టీ నాయకులు, మాస్టారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాలలో కేన్సర్‌పై అవగాహన కార్యక్రమం

గజపతినగరం, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆదివారం ప్రపంచ కేన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకుని క్యాన్సర్‌పై అవగాహన కార్యక్రమం జరిగింది. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రావాడ సత్యనారాయణ ఆధ్వర ్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి స్థానిక సామాజిక ఆసుపత్రి గైకకాలజిస్టు డాక్టర్ అరుణకుమారి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.వివిధ రకాల కేన్సర్ వ్యాధుల గురించి వివరించారు. అలాగే కేన్సర్‌కు కారణమయ్యే రకరకాల కారకాలను గురించి , కేన్సర్ రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ఆమె వివరించారు.మహిళా విద్యార్థినుల అడిగిన పలు సందేహాలను ఆమె నివృత్తి చేశారు. మహిళల్లో రొమ్ము కేన్సర్‌కు సంబంధించి సెల్ఫ్ స్క్రీనింగ్ విధానాన్ని గురించి ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రావాడ సత్యనారాయణతో పాటు వైస్ ప్రిన్సిపాల్ ఉమెన్ ఎంపవర్‌మెంటు సెల్ కోఆర్డినేటర్ పద్మలత, ఐక్యూఎసి కోఆర్డినేటర్ డాక్టర్ మాధవరావు, అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ పిఓ చల్లా శ్రీనివాసరావు, విజయదుర్గ, షర్మిల రాణి, ఎన్.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు

